



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

PEN POWER TELUGU DAILY

ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక : 219 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 15 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 219 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 15 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# వైసీపీ ఒక ఫేక్ పార్టీ

- పొన్నెకల్లు గ్రామంలో టీడీపీ కార్యకర్తలతో చంద్రబాబు సమావేశం
- పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం
- ప్రజామోదం ఉన్నవారికే పదవులు అని చంద్రబాబు స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:**తెలుగుదేశం పార్టీలో ఏ నాయకుడికైనా పదవులు, బాధ్యతలు దక్కాలంటే క్షేత్రస్థాయిలో ప్రజలు, కార్యకర్తల ఆమోదం తప్పనిసరి అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజల మన్ననలు పొందని నేతలకు పార్టీలో స్థానం ఉండదని తేల్చిచెప్పారు. గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గంలోని పొన్నెకల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు.

రానున్న కాలంలో పార్టీ అధికారాన్ని నిలబెట్టుకోవడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవారికే సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేయకుండా, కార్యకర్తలకు దూరంగా ఉండే నాయకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రతి ఎమ్మెల్యే, నాయకుడు తమ సొంత బూత్‌లో పార్టీని బలోపేతం చేసే బాధ్యత తీసుకోవాలని, అప్పుడే క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులు అవగతమవుతాయని సూచించారు. కుప్పంలో తాను కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తానని ఉదహరించారు.

**సొంత మీడియా ఉందని...!**

ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "వైసీపీ ఓ ఫేక్ పార్టీ" అని వ్యాఖ్యానించిన ఆయన, వివేకానందరెడ్డి హత్య కేసును తమ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేశారని ఆరోపించారు. పాస్టర్ ప్రవీణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణిస్తే, ఆ ఘటనపైనా ప్రభుత్వంపై బురద జల్లారని అన్నారు. సొంత మీడియా ఉందని తప్పుడు వార్తలు, అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బూతు రాజకీయాలకు స్వస్తి పలికేందుకే ప్రజలు తమకు అధికారం ఇచ్చారని, తప్పు చేసిన వారిని శిక్షించి తీరుతామని స్పష్టం చేశారు. లిక్కర్, ఇసుక వంటి విధానాల్లో పూర్తి పారదర్శకత పాటిస్తామని, ఎలాంటి మొహమాటాలకు తావుండదని తెలిపారు.

**గుజరాత్ స్ఫూర్తిగా!**

రాష్ట్ర అభివృద్ధికి సుస్థిర ప్రభుత్వం అత్యవసరమని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. గుజరాత్‌లో బీజేపీ ఐదుసార్లు వరుసగా విజయం సాధించిందని, అదే స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లోనూ టీడీపీ సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగాలని ఆకాంక్షించారు. 2019 ఎన్నికల్లో గెలిచి ఉంటే అమరావతి రాజధాని పూర్తయ్యేదని, గత ప్రభుత్వ పాలనలో నిలకడ లోపించడం వల్లే రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతిన్నాయని అభిప్రాయపడ్డారు. తాను తీసుకునే ప్రతి నిర్ణయం రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే తీసుకుంటానని తెలిపారు.

**కార్యకర్తలు స్కిల్ పెంచుకోవాలి**

2019–24 మధ్య కాలంలో ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకుని, ప్రాణాలకు తెగించి పార్టీ కోసం నిలబడిన కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు కొనియాడారు. వారి కుటుంబాలకు పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. పార్టీ యంత్రాంగాన్ని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు బూత్, యూనిట్, క్లస్టర్ల వారీగా పర్యవేక్షణ ఉంటుందని, నాయకులు, కార్యకర్తలు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. పార్టీ కార్యక్రమాల్లో మహిళలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని, బీసీలే టీడీపీకి వెన్నుముక అని పునరుద్ఘాటించారు. ప్రమాదవశాత్తు మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబాలకు రూ.5 లక్షల బీమా అందిస్తున్న ఏకైక పార్టీ టీడీపీయేనని గుర్తుచేశారు.

**ప్రతి ఒక్కరికీ పథకాలు**

సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్ష ఉండదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు హామీ ఇచ్చారు. వచ్చే నెల నుంచే 'తల్లికి వందనం', 'అన్నదాత సుఖీభవ',

వివరాలు 2లో..

## ఏపీలో కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ

- అంతర్జాతీయ పోటీలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ
- చంద్రబాబు సూచనలతో రంగంలోకి మంత్రి నారాయణ
- కృష్ణా నదీ తీరంలో భూముల పరిశీలన
- 2 వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ నిర్మించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో ఏపీ పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ మంత్రి నారాయణ నేడు ఇబ్రహీంపట్నం వద్ద కృష్ణా నది లంక భూములను పరిశీలించారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల పరిధిలోని పెదలంక, చినలంక భూములను పరిశీలించారు. మంత్రి, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్ దాదాపు 3 కిలోమీటర్లు నడిచి లంక భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ, మైలవరం నియోజకవర్గంలో స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు పరిశీలిస్తున్నామని వెల్లడించారు.

వివరాలు 2లో..

## ఆ ఒక్కసారి నేను మోసపోయాను... నేను కరెక్ట్ గా అనలైజ్ చేసుంటే మరోలా ఉండేది



- అంబేద్కర్ జయంతి
- గుంటూరు జిల్లా పొన్నెకల్లులో కార్యక్రమం
- హాజరైన సీఎం చంద్రబాబు
- నాడు గొడ్డలిపోటును గుండెపోటు అని నమ్మానని వెల్లడి
- ఆ చిన్న తప్పుకు రాష్ట్రం భారీ మూల్యం చెల్లించిందని ఆవేదన

వివరాలు 2లో..

## చికోటి ప్రవీణ్ కుమార్‌పై నల్గొండలో కేసు నమోదు

- నల్గొండలో హనుమాన్ జయంతి వేడుకలో పాల్గొన్న చికోటి ప్రవీణ్
- రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ కేసు నమోదు
- సుమోటోగా తీసుకుని కేసు నమోదు చేసిన పోలీసులు

వివరాలు 2లో..



## ఎస్ఎల్‌బీసీ సొరంగంలో వెంటిలేషన్ వ్యవస్థ పునరుద్ధరణ

- ఎస్ఎల్‌బీసీ సొరంగంలో కొనసాగుతున్న సహాయక చర్యలు... వెంటిలేషన్ వ్యవస్థ పునరుద్ధరణ
- సిబ్బందికి ఆక్సిజన్ అందించేందుకు వెంటిలేషన్ వ్యవస్థ పునరుద్ధరణ
- కన్వేయర్ బెల్టు ద్వారా మట్టిని బయటకు తరలిస్తున్నట్లు ప్రత్యేక అధికారి వెల్లడి
- సొరంగంలో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని స్పష్టీకరణ

వివరాలు 2లో..



## వక్ఫ్ చట్ట సవరణపై ఏపీలో భగ్గుమన్న నిరసనలు...

### పలు జిల్లాల్లో ముస్లింల ఆందోళన



- వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్‌లో నిరసనలు
- కడప, నెల్లూరు, విజయనగరంలో ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు
- సవరణ బిల్లును 'నల్ల చట్టం'గా అభివర్ణిస్తూ ఉపసంహరించుకోవాలని డిమాండ్
- వక్ఫ్ ఆస్తుల అన్యాక్రాంతానికి, స్వయంప్రతిపత్తి హననానికి కుట్ర అని ఆరోపణలు
- దేశవ్యాప్త ఆందోళనల కొనసాగింపుగా ఏపీలోనూ నిరసన కార్యక్రమాలు

**పెన్ పవర్ డెస్క్:** కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై దేశవ్యాప్తంగా వ్యక్తమవు తున్న వ్యతిరేకత తాజాగా ఆంధ్రప్రదేశ్‌కు విస్తరించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ముస్లిం సంఘాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేప ట్టాయి. కడప, నెల్లూరు, విజయనగరం జి ల్లాల్లో భారీ ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహిం చి, బిల్లును తక్షణమే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశాయి.కడప జిల్లా వేంపల్లిలో ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసి) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ జరిగింది. స్థానిక మర్కస్ మసీదు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ఈ ర్యాలీలో పాల్గొన్నవారు, వక్ఫ్ సవరణ బిల్లును 'నల్ల చట్టం'గా

వివరాలు 2లో..

## భూమన ఆరోపణలు... విజిలెన్స్ నివేదికలతో టీటీడీ ఈవో కౌంటర్

- మాజీ చైర్మన్ భూమన ఆరోపణలు అవాస్తవమన్న ఈవో శ్యామలరావు
- గోశాలలో గతంలోనే అవకతవకలు.. పాత విజిలెన్స్ నివేదికల వెల్లడి
- పురుగులు పట్టిన దాణా, గడువు తీరిన మందుల వాడకం గతంలో జరిగాయని ఆరోపణ
- గోవుల మరణాల సగటు సాధారణమే... దాచిపెట్టడం లేదని వివరణ
- ప్రసాదాలు, నెయ్యి నాణ్యత పెంచామని స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:**తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో గత ప్రభుత్వ పాలనలో పలు విభాగాల్లో భారీ ఎత్తున అవకతవకలు, తీవ్రమైన నిర్లక్ష్యం చోటుచేసుకున్నాయని టీటీడీ కార్యనిర్వహణాధికారి (ఈవో) జె. శ్యామలరావు సంచలన ఆరోపణలు చేశారు. తిరుమలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఐదేళ్లలో

వివరాలు 2లో..

## రాజధానికి మరో 44 వేల ఎకరాలు కావాలట... చంద్రబాబుపై షర్మిల విమర్శలు

- ఏపీ రాజధాని విస్తరణకు ప్రభుత్వం ఆలోచన
- మరో 44 వేల ఎకరాలు కావాలంటున్నారని షర్మిల ధ్వజం
- అంత అవసరం ఏమొచ్చిందని ప్రశ్న
- గతంలో సేకరించిన 34 వేల ఎకరాల్లో ఏం చేశారో చెప్పాలని నిలదీత



**పెన్ పవర్ డెస్క్:**రాజధాని అమరావతి అంశంలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు. గతంలో రాజధాని నిర్మాణం కోసం సమీకరించిన సుమారు 34 వేల ఎకరాల భూమి వినియోగంపై స్పష్టత ఇవ్వకుండా, కొత్తగా వేల ఎకరాలు సేకరించాల్సిన అవసరం ఏమొచ్చిం దని ఆమె ప్రభుత్వాన్ని

వివరాలు 2లో..

## అటవీ సంపదను తెలంగాణ ప్రభుత్వం నాశనం చేస్తోంది

### కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హర్యానాలో స్పందించిన ప్రధాని మోదీ

- అడవులపై బుల్డోజర్లు పంపడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందన్న మోదీ
- ప్రకృతి నాశనం, వన్యప్రాణులకు హాని ఇదే కాంగ్రెస్ పాలన అని ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై స్పందించారు. హర్యానాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, అడవులపై బుల్డోజర్లు పంపడంలో తెలంగాణ ప్రభుత్వం నిమగ్నమై ఉందని విమర్శించారు. ప్రకృతి విధ్వంసం, వన్యప్రాణులకు హాని కలిగించడం కాంగ్రెస్ పాలనలో సాధారణ విషయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం అటవీ సంపదను నాశనం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు మోసపోతున్నారని అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ హర్యానాలో 800 మెగావాట్ల థర్మల్ పవర్ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు.

వివరాలు 2లో..



## ఏపీ మద్యం కుంభకోణం

### రాజ్ కసిరెడ్డి కోసం హైదరాబాద్‌లో సిట్ వేట ముమ్మరం

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి కోసం ఏపీ పోలీసుల ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గాలింపును తీవ్రతరం చేసింది. ఈ క్రమంలో సిట్ అధికారులు హైదరాబాద్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా కసిరెడ్డికి సంబంధం ఉన్నట్లు భావిస్తున్న ప్రదేశాల్లో విస్తృత సోదాలు నిర్వహిస్తున్నారు.మద్యం కుంభకోణం దర్యాప్తులో భాగంగా రాజ్ కసిరెడ్డి పాత్ర కీలకమని సిట్ అధికారులు ముందునుంచీ భావిస్తున్నారు. ఈ కేసు విచారణకు హాజరు కావాలంటూ

వివరాలు 2లో..

- ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డి
- సిట్ విచారణకు పలుమార్లు గైర్హాజరు, ప్రస్తుతం పరారీ
- హైదరాబాద్‌లో కసిరెడ్డి కోసం 10 ప్రత్యేక సిట్ బృందాల గాలింపు
- అరేటా హాస్పిటల్, కసిరెడ్డి నివాసం, కార్యాలయాల్లో విస్తృత సోదాలు
- కుటుంబ సభ్యులు, సన్నిహితుల ద్వారా ఆచూకీ గుర్తించే ప్రయత్నం

# భూమన ఆరోపణలు... విజిలెన్స్ నివేదికలతో టీటీడీ ఈవో కౌంటర్

- మొదటి పేజీ తరువాయి

జరిగిన అక్రమాలపై, ముఖ్యంగా గోశాల నిర్వహణ, ఐటీ విభాగం, కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై పలు కీలక విషయాలను ఆధారాలతో సహా వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు టీటీడీలో వ్యవస్థల ప్రక్షాళనకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. టీటీడీ గోశాలల నిర్వహణపై మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఇటీవల చేసిన ఆరోపణలను ఈవో శ్యామలరావు తీవ్రంగా ఖండించారు. ఆ ఆరోపణలు అవాస్తవమని, హిందువుల మనోభావాలను, టీటీడీ సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. గోశాలలో చోటుచేసుకున్న తీవ్ర నిర్లక్ష్యం, అవకతవకలు తమ హయాంలో జరిగినవి కావని, 2021 మార్చి నుంచి 2024 మార్చి మధ్య కాలంలో గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయని స్పష్టం చేశారు. ఇందుకు ఆధారంగా గత విజిలెన్స్ నివేదికలను, ఫోటోలు, వీడియోలను ఆయన మీడియాకు చూపించారు.

"గోవులు తాగే నీరు నాచు పట్టినా, పురుగులు పట్టినా ఎవరూ పట్టించుకోలేదు. పురుగులు పట్టిన, దుర్వాసన వస్తున్న నాణ్యత లేని దాణా పెట్టారు. లేబుల్స్ లేని, గడువు తీరిన మందులను వినియోగించారు. గోశాల ప్రాంగణంలో మందులు ఎక్కడపడితే అక్కడ పడేశారు" అని విజిలెన్స్ నివేదికల ఆధారంగా ఈవో ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో మరణించిన గోవుల వివరాలను (సప్రెషన్ ఆఫ్ డెత్స్) కూడా దాచిపెట్టారని, అసలు గోవులు లేని గోశాలకు దాణా సరఫరా చేసినట్లు చూపి నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. అనారోగ్యంతో ఉన్న పశువులను వేరుగా ఉంచకుండా మిగతా వాటితో కలిపి ఉంచడం, కనీసం విజిలెన్స్ అధికారులను కూడా తనిఖీలకు అనుమతించకపోవడం వంటివి గతంలో జరిగాయని నివేదికలను ఉటంకిస్తూ తెలిపారు. ఈ నివేదికలపై గతంలో ఎటువంటి చర్యలు తీసుకోలేదని, తాము ఇప్పుడు ప్రక్షాళన చర్యలు చేపట్టామని ఈవో తెలిపారు.గత మూడు నెలల్లో 100కు పైగా గోవులు చనిపోయాయన్న ఆరోపణను ఖండిస్తూ, జనవరి–మార్చి మధ్య 43 గోవులు మరణించాయని, ఇది గత సంవత్సరాల సగటుకు (నెలకు సుమారు 15) అనుగుణంగానే ఉందని తెలిపారు. వృద్ధాప్యం, అనారోగ్యం కారణంగా సహజ మరణాలు సంభవిస్తాయని, వీటిని దాచిపెట్టడం లేదని, పోస్టుమార్టం నిబంధనల ప్రకారమే నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో 59 దూడలు జన్మించాయని కూడా ఈవో శ్యామలరావు తెలిపారు. గోశాలల్లో సిబ్బంది కొరత ఉందని అంగీకరించి, ఖాళీగా ఉన్న 135 పోస్టులను భర్తీ చేయడానికి కమిటీ వేశామని తెలిపారు. ప్రస్తుత గోశాలల పరిస్థితులు మెరుగ్గా ఉన్నాయని, ఎవరైనా పరిశీలించుకోవచ్చని ఈవో అన్నారు.

టీటీడీ ఐటీ విభాగంలోనూ గత హయాంలో నిబంధనలకు విరుద్ధంగా జీఎం స్థాయి అధికారి నియామకం జరిగిందని ఈవో ఆరోపించారు. ఐటీ విభాగం వైఫల్యం కారణంగానే ఒకే దళారి ఏకంగా 50 సార్లు ఆర్జిత సేవా టికెట్లను పొందగలిగారని తెలిపారు. స్వామివారికి వినియోగించే ఆవు నెయ్యి కొనుగోలులో, అన్నప్రసాదం తయారీలో నాణ్యత లోపించిందని, గతంలో కల్తీ నెయ్యి సరఫరా చేసిన దాతను బ్లాక్ లిస్ట్ లో పెట్టామని తెలిపారు. ప్రస్తుతం నాణ్యమైన నందిని నెయ్యిని వాడుతున్నామని, అన్నప్రసాదాల నాణ్యతను కూడా గణనీయంగా మెరుగుపరిచామని అన్నారు.

ఆర్గానిక్ ప్రసాదాల పేరుతో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని, కేవలం రూ.3 కోట్ల విలువైన సరుకులకు ఏకంగా రూ.25 కోట్లు చెల్లించినట్లు గుర్తించామని శ్యామలరావు పేర్కొన్నారు. వివాదాస్పద వైష్ణవి డెయిరీకి గత మార్చిలో ఇచ్చిన పాల సేకరణ టెండర్‌ను నాణ్యతా లోపాల కారణంగా రద్దు చేశామని వెల్లడించారు.

తాను జూన్ 2024లో ఈవోగా బాధ్యతలు స్వీకరించే ముందు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశానని, టీటీడీలో వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటిని సరిదిద్దాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని శ్యామలరావు గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్ది, టీటీడీలో ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టామని, భక్తుల మనోభావాలకు అనుగుణంగా వసతులను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వ్యవస్థలను గాడిలో పెట్టి, పారదర్శకమైన పాలన అందించడమే తమ లక్ష్యమని ఈవో స్పష్టం చేశారు.

## ఎడిటర్ వ్యూ

## ముందుకెళ్లేది ఎలా?

శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో ప్రమాదం జరిగిన యాభై రోజులు దాటుతున్నప్పటికీ ఇంకా మృతదేహాల ఆచూకీ లభించలేదు. సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తున్నా ఫలితం లేకుండా పోతుంది. ఎవరు ఏమీ చేయలేని పరిస్థితి. దేశంలో పేరుగాంచిన సంస్థలు రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొంటున్నా ఆశించిన స్థాయిలో పురోగతి లేదు. ఆరుగురి ఆచూకీ కోసం ఇంకా వెదుకులాట కొనసాగుతూనే ఉంది. పన్నెండు బృందాలు నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ ముందడగుపడటం లేదు. దీంతో లోపల చిక్కుకుపోయిన కార్మికుల కుటుంబాలు మాత్రం తమ వారి మృతదేహాలయినా దొరుకుతాయా? లేదా? అన్న అనుమానం వారిలో బయలుదేరి ఆందోళన వ్యక్తమవుతుంది.

**యాభై రోజులు గడుస్తున్నా...**

ఫిబ్రవరి 22వ తేదీన శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో ప్రమాదం జరిగింది. అందులో ఎనిమిది మంది చిక్కుకోగా అందులో రెండు మృతదేహాలను మాత్రమే ఇప్పటి వరకూ బయటకు తీసుకురాగలిగారు. 42 మంది ప్రాణాలతో బయటపడినా లోపల ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. మార్చి 9వ తేదీన ఇంజినీర్ గురుప్రీత్ సింగ్ మృతదేహం లభించింది. మార్చి 25న మరో ఇంజినీర్ మనోజ్ కుమార్ మృతదేహాన్ని బయటకు తేగలిగారు. మిగిలిన ఆరు మృతదేహాలు మాత్రం చిక్కడం లేదు. సహాయక బృందాలు మొత్తం మూడు షిఫ్ట్ లలో పనిచేస్తున్నప్పటికీ ఇప్పటికీ కూడా సహాయక చర్యలు పూర్తి కాకపోవడంపై కార్మికుల బంధువులు పెదవి విరుస్తున్నారు.

**శకలాల తరలింపు...**

అయితే టీబీఎం మిషన్ శకలాల తరలింపు దాదాపు పూర్తి కావచ్చిందని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకూ 173 మీటర్ల వరకూ శిధిలాలను తొలగించామని, మిగిలిన ఎనభై మీటర్ల దూరంలోనే మృతదేహాలు ఉండవచ్చని సహాయక బృందాలు చెబుతున్నాయి. అక్కడకు వెళ్లాలంటే టన్నెల్ పైభాగం నుంచి నీటి ఊట వస్తుండంతో చర్యలకు ఆటంకంగా మారింది. డీ1 , డీ2 పాయింట్లుగా గుర్తించిన సహాయక బృందాలు ఒక్కొక్కటిగా తొలగించుకుంటూ నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. మట్టి, రాళ్లతో పాటు నీరు ఉబికి వస్తుండటంతో ప్రమాదకరంగా ఉన్న పరిస్థితుల మధ్య తవ్వకాలు జరపాలంటే కష్టంగా మారిందన్నది అధికారుల అభిప్రాయం. నిపుణుల సూచనలతోనే సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## ఎస్ఎల్‌బీసీ సొరంగంలో వెంటిలేషన్ వ్యవస్థ పునరుద్ధరణ

**పెన్ పవర్ డెస్క్:**ఎస్ఎల్‌బీసీ సొరంగంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం జరిగి 50 రోజులు పైగా గడిచింది. సహాయక చర్యలు చేపడుతున్న సిబ్బందికి ఆక్సిజన్ సరఫరా చేయడానికి వెంటిలేషన్ వ్యవస్థను పునరుద్ధరించారు. ఐదు ఎస్కలేటర్ల ద్వారా మట్టి తవ్వకాలు చేస్తున్నారు. తవ్విన మట్టిని కన్వేయర్ బెల్టు ద్వారా బయటకు తరలిస్తున్నారు. సొరంగం వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ సమావేశమయ్యారు. అనంతరం మాట్లాడుతూ, సహాయక బృందాలు నిర్విరామంగా సేవలు అందిస్తూ ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నాయని అన్నారు. సొరంగంలో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు.సొరంగం లోపలి నుంచి మట్టి తరలింపు ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించారు. డీ–వాటరింగ్ ప్రక్రియ కూడా కొనసాగుతోందని అన్నారు. సహాయక బృందాల భద్రతకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

## చికోటి ప్రవీణ్ కుమార్‌పై నల్గొండలో కేసు నమోదు

**పెన్ పవర్ డెస్క్:**బీజేపీ నాయకుడు చికోటి ప్రవీణ్ కుమార్‌పై నల్గొండ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారంటూ పోలీసులు సుమోటోగా స్వీకరించి కేసు నమోదు చేశారు. నల్గొండ పోలీసులు ఆయనను విచారణకు పిలిచే అవకాశం ఉంది. రెండు రోజుల క్రితం హనుమాన్ జయంతి సందర్భంగా నగరంలో స్థానిక బీజేపీ నేతలు శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రలో చికోటి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. చికోటి ప్రవీణ్ కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేయడంపై స్థానిక బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## వైసీపీ ఒక ఫేక్ పార్టీ

- మొదటి పేజీ తరువాయి

'మత్స్యకార భరోసా' వంటి పథకాలను అమలు చేయనున్నట్లు ప్రకటించారు. కార్యకర్తల సంక్షేమం, పార్టీ బలోపేతం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## ఏపీ మద్యం కుంభకోణం

- మొదటి పేజీ తరువాయి

గతంలోనే ఆయనకు నోటీసులు జారీ చేసినప్పటికీ, కసిరెడ్డి స్పందించలేదని, విచారణకు గైర్హాజరై తప్పించుకు తిరుగుతున్నారని సిట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ కుంభకోణం వెనుక ఉన్న మరింత మంది కీలక వ్యక్తుల వివరాలు రాబట్టాలంటే కసిరెడ్డి విచారణ అత్యంత ముఖ్యమని దర్యాప్తు అధికారులు నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.

హైదరాబాద్‌లో మొత్తం 10 ప్రత్యేక సిట్ బృందాలు ఈ గాలింపు చర్యల్లో పాల్గొంటున్నట్లు సమాచారం. రాజ్ కసిరెడ్డి నివాసం, కార్యాలయంతో పాటు ఆయన సన్నిహితులు, బంధువుల ఇళ్లలో కూడా అధికారులు ఏకకాలంలో సోదాలు చేపడుతున్నారు. ఒకటి రెండు రోజుల పాటు ఈ సోదాలు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. రాజ్ కసిరెడ్డి లభ్యమైతే ఈ కేసు దర్యాప్తులో కీలక పురోగతి లభించవచ్చని, మరిన్ని వివరాలు బయటకు వస్తాయని సిట్ అధికారులు భావిస్తున్నారు. కసిరెడ్డి దొరికితే తక్షణమే అదుపులోకి తీసుకునే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు అంటున్నాయి. రాజ్ కసిరెడ్డి... ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ కు బంధువు అని తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఐటీ సలహాదారుగా వ్యవహరించారు.

## రాజధానికి మరో 44 వేల ఎకరాలు కావాలట... చంద్రబాబుపై షర్మిల విమర్శలు

- మొదటి పేజీ తరువాయి

సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ల్యాండ్ పూలింగ్ ద్వారా, ఇతర మార్గాల్లో సేకరించిన 34 వేల ఎకరాల్లో అసలు ఏం అభివృద్ధి జరిగిందో చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. "ఆలూ లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుంది ఏపీ సీఎం చంద్రబాబు తీరు. రాజధాని అమరావతి పేరుతో సేకరించిన 34 వేల ఎకరాల్లో అభివృద్ధికే దిక్కులేదు. పునరుజ్జీవనం పేరుతో ఇప్పుడు మరో 44 వేల ఎకరాలు అర్జెంటుగా అవసరం వచ్చిందట. అందులో అద్భుత ప్రపంచం కడతాడట. అరచేతిలో వైకుంఠం చూపించడం, %రూ×% పేరుతో గ్రాఫిక్స్ మాయ చేయడం, లేనిది ఉన్నట్లు నమ్మించడం ఒక్క బాబు గారికే తెలిసిన విద్య. రాజధాని విస్తరణ పేరుతో, విలువైన రైతుల భూములను మళ్ళీ తక్కువకే కాజేసి, తన అనుయాయులకు కట్టబెట్టి, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూసే కుట్ర తప్ప మరోటి కాదు. కూటమి ప్రభుత్వానికి భూ దోపిడీపై పెట్టే శ్రద్ధ... ప్రజా రాజధాని అమరావతి నిర్మాణంపై పెట్టడం లేదు. సేకరించిన భూముల్లో ముందు రాజధాని కట్టాలన్న చిత్తశుద్ధి అసలే లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబును కాంగ్రెస్ పార్టీ పక్షాన సూటిగా ప్రశ్నిస్తున్నాం. రాజధాని విస్తరణకు భూములు సేకరించడం తప్పు కాదు. అఖండ అమరావతికి మోకాలడ్డడం మా ఉద్దేశం అంతకన్నా కాదు. కానీ సేకరించిన 34 వేల ఎకరాల్లో అసలు రాజధాని ఎక్కడ? కూలిపోయే స్థాయిలో ఉన్న తాత్కాలిక కట్టడాలు, ఎటు చూసినా పాడుబడిన భూములు... ఇదేనా ఆంధ్రుల ఆత్మగౌరవం? సింగపూర్ ను తలదన్నే ఆకాశ హర్మ్యాలు ఎక్కడ? రాజధానిని ముందు నిలబెట్టకుండా... ఒక రూపం అంటూ తీసుకురాకుండా... చిత్రాలతో విచిత్రాలు చేస్తూ... ఇప్పుడే 44 వేల ఎకరాలు అదనంగా గుంజుకోవడం అంటే మరో నాలుగు మండలాల రైతులను మోసం చేస్తున్నట్లు కాదా? ఫేజ్–1 లో సేకరించిన 34 వేల ఎకరాల్లో 2 వేల ఎకరాలు మిగలడం ఏంటి? సీడ్ క్యాపిటల్ కి పోను మిగిలిన 20 వేలకు పైగా ఎకరాలు, 15 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఎవరికిచ్చారు? ఏ సంస్థలకు కేటాయించారు? ఏ ప్రాతిపదికన భూములు ఇచ్చారు?... ఈ ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పాలి. 34 వేల ఎకరాలపై వెంటనే పూర్తి స్థాయి శ్వేతపత్రం విడుదల చేయాలి" అని షర్మిల డిమాండ్ చేశారు.

## వక్ఫ్ చట్ట సవరణపై ఏపీలో భగ్గుమన్న నిరసనలు...

- మొదటి పేజీ తరువాయి

పేర్కొంటూ దాన్ని రద్దు చేయాలని, మత సామరస్యాన్ని పరిరక్షించాలని నినాదాలు చేశారు. ఇదే తరహాలో విజయనగరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద కూడా ముస్లిం సంఘాల ప్రతినిధులు నల్ల వస్త్రాలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు.నెల్లూరు నగరంలోనూ ఈ బిల్లుకు వ్యతిరేకంగా వేలాది మంది ముస్లింలు షాజీ మంజిల్ నుంచి గాంధీ సర్కిల్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, తమ పూర్వీకులు దానం చేసిన ఆస్తులతో సహా వక్ఫ్ ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకుని, వాటిని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని తీవ్రంగా ఆరోపించారు. వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే ఈ ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్రం ఈ చట్ట సవరణను పునఃపరిశీలించి, వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.దేశవ్యాప్తంగా కేరళ, తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో వక్ఫ్ సవరణ బిల్లుపై ఇప్పటికే తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాధర్నా కూడా జరిగింది. గత కొద్ది రోజులుగా కడపలో మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా సైతం నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటూ, ఇది ముస్లింల ఆస్తులను హరించే కుట్ర అని విమర్శిస్తున్నారు. అయితే, వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగాన్ని నిరోధించడానికే ఈ సవరణలు చేశామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. దీనికి విరుద్ధంగా, ఈ సవరణలు వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తికి, మత స్వేచ్ఛకు భంగం కలిగించేలా ఉన్నాయని నిరసనకారులు, విపక్షాలు ఆరోపిస్తున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ కొనసాగిస్తామని ముస్లిం సంఘాల నాయకులు స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం వివాదాస్పద వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకునే వరకు తమ పోరాటం ఆగదని వారు తేల్చిచెప్పారు.

## ఏపీలో కృష్ణా నదీ తీరంలో భారీ స్పోర్ట్స్ సిటీ

- మొదటి పేజీ తరువాయి

అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించేలా స్పోర్ట్స్ సిటీ ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారని వివరించారు. స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి 2 వేల ఎకరాల భూమి అవసరం ఉంటుందని పేర్కొన్నారు.

కృష్ణా నది లంక భూముల్లో స్పోర్ట్స్ సిటీ సాధ్యాసాధ్యాలపై కమిటీ వేస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు. ఈ కమిటీలో కలెక్టర్, జల వనరుల శాఖ అధికారులు, ఇతర అధికారులు ఉంటారని తెలిపారు. ఈ కమిటీ స్పోర్ట్స్ సిటీపై నెల రోజుల్లోగా నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ముందుకు వెళతామని స్పష్టం చేశారు.

ఇక, రాజధాని అమరావతి గురించి కూడా మంత్రి నారాయణ మాట్లాడారు. రాజధాని నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయని వెల్లడించారు. రాజధానిలో 3 వేల మంది కార్మికులు, 500 యంత్రాలు పనిచేస్తున్నట్టు తెలిపారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి 15 వేల మంది కార్మికులు పనుల్లో పాల్గొంటారని వివరించారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

### ఆ ఒక్కసారి నేను మోసపోయాను...

## నేను కరెక్ట్ గా అనలైజ్ చేసుంటే మరోలా ఉండేది

**పెన్ పవర్ డెస్క్:** అంబేద్కర్ జయంతి సందర్భంగా గుంటూరు జిల్లా పొన్నెకల్లులో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలపై ధ్వజమెత్తారు. గోశాలలో గోవులు చనిపోయాయంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. "గోశాలలో పశువులు చనిపోయాయంట... ఆయన (భూమన) బాధపడుతున్నాడంట! దేవుళ్లపై దాడులు చేసిన మీకు (వైసీపీ నేతలు)... ఈ రోజున వెంకటేశ్వరస్వామిపై ఇంత భక్తి వచ్చిందంటే నాకు అర్థం కావడంలేదు. మీరు ఏనాడూ వెంకటేశ్వరస్వామికి సంప్రదాయాలు పాటించిన వాళ్లు కాదు. వెంకటేశ్వరస్వామి మా ఇంటి ఇలవేల్పు. ఆయనకు అపవిత్రత కలిగించే చర్యలకు పాల్పడినప్పుడు బాధ కలుగుతుంది. అలాంటి మీరు... ఇవాళేదో జరగరానిది జరిగిపోయిందంటూ కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ఇలాంటి కపట నాటకాలు ఇకనైనా కట్టిపెట్టండి.

ఒకసారి నేను కూడా మోసపోయాను. గొడ్డలి పోటును గుండెపోటుగా నమ్మి ఆ రోజు మోసపోయాను. మీరొక్క విషయం గుర్తుపెట్టుకోవాలి... నేను గనుక అనలైజ్ చేసి కరెక్ట్ గా అర్థం చేసుకుని ఆ రోజే దోషులను అరెస్ట్ చేసుంటే ఏమై ఉండేదో! ఆ ఒక్క చిన్న తప్పుకు రాష్ట్రం భారీ మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. అందుకే అవతలి వారు చేసే కుట్రలను ప్రజాచైతన్యం ద్వారా జనాల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉంది. లేకపోతే మళ్లీ నష్టం జరిగే అవకాశం ఉంటుంది" అని చంద్రబాబు వివరించారు.

## తిరుమలేశుని సేవలో అన్నా కొణిదల

### కుమారుడు మార్క్ శంకర్ పేరిట నిత్యాన్నదానానికి రూ. 17 లక్షల విరాళం



**తిరుపతి/ పెన్ పవర్/ ఏప్రిల్ 14 :** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ సతీమణి శ్రీమతి అన్నా కొణిదల దర్శించుకున్నారు. సోమవారం వేకువజామున వైకుంఠ క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోని ప్రవేశించి శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో శ్రీమతి అన్నా కొణిదల కి వేద పండితులు వేదాశీర్వచనం అందించి, శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామివారి ఆలయం ఎదురుగా ఉన్న అఖిలాండం వద్ద హారతులు ఇచ్చారు. స్వామి వారికి కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

**స్వయంగా భక్తులకు అన్నప్రసాదం వడ్డించిన అన్నా కొణిదల :** స్వామి వారి దర్శనానంతరం ఉదయం 10 గంటల సమయంలో శ్రీమతి అన్నా కొణిదల మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ నిత్యాన్నదాన సత్రాన్ని సందర్శించారు. కుమారుడు కొణిదల మార్క్ శంకర్ పేరిట రూ. 17 లక్షలు విరాళాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులకు అందించారు. అనంతరం నిత్యాన్నదాన సత్రంలో శ్రీవారి భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. అనంతరం భక్తులతో కలిసి అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో శ్రీ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు.

# పెన్ పవర్

## వై.ఎస్.ఆర్. కడప అన్నమయ్య జిల్లా

## ఇష్టమైన కోర్సులు ఎంచుకోండి మీ విద్యాభివృద్ధికి నేను అండగా ఉంటా...

### - విద్యార్థులతో మంత్రి సత్యకుమార్ యాదవ్





**ధర్మవరం, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ధర్మవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాయి కృప జూనియర్ కళాశాల, వాసవి జూనియర్ కళాశాల, పలు కళాశాల విద్యార్థులను సోమవారం స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ఫోన్ లో విద్యార్థులను ఉద్దేశించి పలు విషయాలను పంచుకున్నారు. ఇంటర్ పరీక్షలో మంచి మార్కులు సాధించినందుకు విద్యార్థులందరికీ శుభాకాంక్షలు చెపుతూ ఇదే ఒరవడిని కొనసాగిస్తూ భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలను సాధించాలన్నారు. విద్యార్థుల విజయంలో కీలకపాత్ర పోషించిన అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులకు మంత్రిగారు అభినందనలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థుల కోసం ప్రభుత్వం మంచి సదుపాయాలను కల్పిస్తోందని విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని ప్రోత్సహించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలంటే విద్య వల్ల మాత్రమే సాధ్యమవుతుందని , ప్రతి విద్యార్థి తమకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ లక్ష్య సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తూ ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు తాము చదవదలచుకొనే కళాశాలల్లో చేరడానికి తాను సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు, సాయి కృప జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పురుషోత్తం రెడ్డి, వాసవి జూనియర్ కళాశాల ఇంచార్జ్ శివ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో

# యువత ముందుకు సాగాలి

### రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్



**కర్నూలు పెన్ పవర్ ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మహోన్నతుడు అని, వారి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం నగరంలోని స్థానిక పాత బస్టాండ్‌లో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమాజంలో అందరికీ సమాన హక్కులు కల్పించడం లో ముఖ్యపాత్ర వహించాడన్నారు. అందుకొరకే జన్మించి వంద సంవత్సరాలు పూర్తి అయిన బిఆర్ అంబేద్కర్ గారిని ఇప్పుడు కూడా మనం స్మరించుకుంటు ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించుకుంటున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ ప్రభుత్వంలో రాజ్యాంగం లోని విధివిధానాలను సక్రమంగా అమలు పరుస్తోందని మంత్రి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి అని మంత్రి అన్నారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏఆశయాలతో అయితే రాజ్యాంగ పీఠికను వ్రాశారో అందులో భాగంగా మాలాంటి సామాన్యులు కూడా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారం రాజకీయపరంగా చైతన్యవంతులమై చట్ట సభల్లో అడుగుపెట్టి ప్రజల గొంతును అక్కడ వినిపించే అవకాశం కలిగిందన్నారు. ఇదంతా కేవలం బిఆర్ అంబేద్కర్ ఏ ఆశయంతో అయితే రాశారో అందులో భాగమేనని సగర్వంగా చెప్పుకుంటున్నానని అన్నారు. మా వెనుక ఉన్న ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలంటే రాజ్యాంగంలోని ప్రతి అంశాన్ని గౌరవించుకుంటు, ఆహక్కులను పొందుతూ సమ సమాజ స్థాపన లక్ష్యంగానే ముందుకు సాగాలన్నారు, మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఈ సంవత్సరం రాజ్యాంగ ఉత్సవాలను కూడా పాటించాలని పార్లమెంటులో చెప్పారని అంటే ఇది రాజ్యాంగం యొక్క గొప్పతనం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగించు కుంటు రాబోయే రోజుల్లో బడుగు బలహీన వర్గాల వారు కూడ రాజ్యాంగ ఫలాలను ఆస్వాదిస్తూ ముందుకు సాగాలని కోరుకుంటున్నాను అని ఎంపీ అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమ సమాజంలో అందరికీ సమాన హక్కులు కావాలని, అంటరానితనాన్ని రూపుమాపాలని, పోరాడిన వ్యక్తి అని అందుకొరకే ఈరోజు సమాజం లో ఈ విధంగా ఉంటున్నామని అన్నారు. నిరుపేద కుటుంబంలో ఉండిన విద్యను అభ్యసించి ఒక రాజకీయ నాయకుడిగా, ఆర్థికవేత్తగా, ఎదిగాడని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జెడి రంగ లక్ష్మి, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ కులాల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

### రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జాతికి అందించిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బొమ్మలసత్రం బ్రిడ్జి క్రింద వున్న వారి విగ్రహానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ భరత జాతికి ఎనలేని సేవలు అందించా రని.... ఆయన చేసిన సేవలు స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, సమాజ సంక్షేమవాది, దళితుల హక్కుల కోసం పోరాడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మ రణీయులని మంత్రి అన్నారు. దేశానికి దశ, దిశ ఏర్పాటు చేసిన మహనీయుడు అని అన్నారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపొం దించుకోవడానికి ప్రపంచ దేశాలు తిరిగి అక్కడ అమలు అవుతున్న పరిపాలన అంశాలను



తెలుసుకొని పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఘనత వారికే చెందుతున్నారు. అదే విధంగా వారి ఆశయాలకు తగ్గట్టుగా రాష్ట్రాన్ని, దేశాన్ని పయనింపజేసేలా కృషి చేయాలన్నారు. చట్టసభల్లో కూడా వెనుకబడిన వర్గాలకు అవకాశాలు కల్పించిన గొప్ప వ్యక్తి డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో డా.బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ, కార్యాలయం ఎదుట మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ మాబూన్నిసా, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్‌కి ఘన నివాళులు



**అనంతపురం పెన్ పవర్ ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత "భారతరత్న" బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి మహోత్సవాలు సందర్భంగా సోమవారం అనంతపురం నగరంలోని జిల్లా ప్రజాపరిషత్ సర్కిల్‌లో ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.

## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు అనుసరణీయం



**తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆర్టీసీ బస్ స్టాండ్ సర్కిల్ వద్ద వారి విగ్రహానికి తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు, తిరుపతి మునిసిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్‌సి మునికృష్ణ, జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, పలు సంఘాల నాయకులు, తదితరులు పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆయన మార్గం అనుసరణీయమన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా పొంది ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారితో పాటు, దళిత సంఘాల నాయకులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తి పొంది జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించాలన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్.అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్ గా ఉంటూ 2 సంవత్సరాల 11 నెలల 17 రోజుల్లో రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అంతటి పటిష్టమైన రాజ్యాంగాన్ని తయారు చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. జిల్లా కలెక్టర్ గా తాను ఎంపికైన తర్వాత ఐఎఎస్ శిక్షణ నిమిత్తం ముస్సోరి వెళ్లన సమయంలో అక్కడ లిఖిత పూర్వ రాజ్యాంగ ప్రతిని చూసి చాలా సంతోషం వేసింద న్నారు. సదరు రాజ్యాంగంలో దేశ అభివృద్ధి, సంక్షేమానికి అణుగుణంగా ఎప్పటికపుడు సవర ణలు చేసుకోవడం జరుగుతుందన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ సంఘ సంస్కర్త, రచయితతో పాటు వారు గొప్ప పండితుడన్నారు. ప్రపంచ మేధావని వారి మేధస్సుకు మెచ్చి వారికి భారతరత్న ఇచ్చి వారిని గౌరవించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుత భావితరాలు కూడా వారు అందించిన సంక్షేమ ఫలాలను సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్నతనంలో వారు ఎదుర్కొన్న అంటరానితం, కుల వివక్షతను చదువుతో అధిగమించారని, అందుకు విద్యా ర్థులు కూడా విద్య వారి జీవితంలో ఎంత ప్రముఖ పాత్ర పోషిస్తుందనేది తెలుసుకోవాలని... సరైన విద్య ఉంటే ఎంతటి అవరోధనైనా ఎదుర్కొని నిలబడి ఉన్నత స్థాయిలో నిలబడి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడంతో పాటు మరికొంత మందిని ఉన్నతంగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ మాసంలో వచ్చే ముగ్గురు మహనీయుల జయంతి వేడుకలను వసతి గృహాల్లోనే నిర్వహించాలని ఆదేశించడం జరిగిందని తదనుగుణంగా వారి ద్వారా విద్యార్థులు స్ఫూర్తి పొందాలన్నారు. ఎకనమిక్స్ లాంటి కష్టమైన సబ్జెక్టులో పిహెచ్డి పొందిన మొట్టమొదట వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్ అని తెలిపారు. జిల్లాలో 86 ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలు ఉన్నాయని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం మీద నమ్మకంతో వసతి గృహంలో చేర్పడం జరిగిందని అందుకు వసతి గృహ సిబ్బంది కూడా వారికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించాలన్నారు. విద్యార్థులు కూడా కేవలం మార్కుల కోసమే కాకుండా సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని తద్వారా సబ్జెక్ట్ పై పట్టు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఫోన్స్, టాబ్స్ మాయలో పడి చదువును నిర్లక్ష్యం చేయకుండా ఖాళీ సమయాల్లో మహనీయులు వ్రాసిన పుస్తకాలను పఠనం చేయాలన్నారు. ఆడపిల్లలు చదువుతో పాటు దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో జరుగుతున్న తరువాయి 5లో..

## విభిన్న ప్రతిభావంతులు ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలి

### విభిన్న ప్రతిభావంతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆచరణాత్మక చర్యలు తీసుకుంటోంది ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ




**అనంతపురం, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** విభిన్న ప్రతిభావంతులు స్వయం ఉపాధి పథకం కింద రుణాలు మరియు ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని జిల్లా పరిషత్‌లో ఉన్న డి.పి.ఆర్.సి. సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభా వంతుల, వయోవృద్ధుల సహాయ సంస్థ, అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల స్వయం ఉపాధి పథకం రుణాలు మరియు ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ వికలాంగుల ఆర్థిక అభివృద్ధి సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా జిల్లాలోని 12 మంది విభిన్న ప్రతిభావంతులకు NDFDC కింద 27 లక్షల 55 వేల రూపాయల రుణాలను పంపిణీ చేశామన్నారు. డిగ్రీ, ఇతర వృత్తివిద్య కోర్సులు అభ్యసిస్తున్న 25 మంది విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులకు రూ.9.50 లక్షల విలువ చేసే ల్యాప్ ట్యాప్ లను, నలుగురు బదిరులకు 58 వేల విలువైన టచ్ ఫోన్ లను, 5 మంది విభిన్న ప్రతిభావంతులకు 56 వేల రూపాయలు విలువ చేసే వీల్ చైర్ లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు స్వయం ఉపాధి పథకం రుణాలు మరియు ఉపకరణాలను అన్ని రకాలుగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులకు మొత్తం 40 లక్షల రూపాయల విలువైన రుణాలు మరియు ఉపకరణాలను పంపిణీ చేయడం జరిగింది. ఇందులోభాగంగా జిల్లాలోని 12 మంది తరువాయి 5లో..

## కడపలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 14 :** కడప శాసన సభ్యురాలు మరియు ప్రభుత్వ విప్ శ్రీమతి రెడ్డెప్ప గారి మాధవి గార్ల కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు, పొలిటిబ్యూరో సభ్యులు శ్రీ రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి గార్ల ఆదేశాల మేర భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ఆ మహానీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుంది. భారత దేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ గారి కృషి అమోఘం. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారు. అంబేద్కర్ గారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అని అశోక్ నగర్ 5వ డివిజన్ టీడీపీ నాయకులు బోనం శిలాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో తిరుమలేష్, టిడిపి కడప ఉపాధ్యక్షులు, ప్రముఖ సేవాకర్త స్నేహశీలి, మన్సూర్ ఖాన్ ,ఖాజా పీర్, ఇమ్రాన్, జిలాని బాషా, గంగరాజు, అబ్రహం, సెల్వకుమార్, వంశీ, ప్రభాకర్ తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



**కడప పెన్ పవర్ ఏప్రిల్ 14 :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఈరోజు కడప ఆర్టిసి బస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గజమాలతో సత్కరించడమైనది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి రామచంద్ర బాబు, విజయకుమార్ జయరాం సుబ్బయ్య, నాగరాజు, హరికొండయ్య, కోడూరు పెంచలయ్య కృష్ణా నాయక్, సావిత్రిబాయి, వెంకట స్వామి నాయక్ తదితరులుఅందరూ పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాలు





**కర్నూలు పెన్ పవర్ ఏప్రిల్ 14 :** వెల్దుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పూలమాలవేసి నివాళులర్పించారు.

### భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో
## బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



**తిరుపతి పెన్ పవర్ ఏప్రిల్ 14 :** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఎం ఆర్. పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కౌట్స్ కమిషనర్ వంశీ రాజా, వయోజన వనరుల కమిషనర్ యం.మునీంద్ర రెడ్డి, డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ కమిషనర్ జి.వెంకటేశులు, ఇన్చార్జ్ సెక్రెటరీ జి.విజయ్ కుమార్, అసిస్టెంట్ లీడర్ ట్రైనర్ ఎం.జయ రామ, క్వార్టర్ మాస్టర్ మునిరత్నం, ట్రైనింగ్ కౌన్సిలర్ వెంకటేశులు, స్కౌట్ మాస్టర్ వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా
## దేశ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు
### - నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబు



**ధర్మవరం, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** దేశ రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ గారి 135వ జయంతిని పురస్కరించుకొని ధర్మవరం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద మరియు పోతుకుంట పంచాయతీ ఎస్సీ కాలనీ వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి శ్రీ హరీష్ బాబు గారు అంబేద్కర్ విగ్రహానికి పుష్పమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ గారు న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, మరియు ముఖ్యంగా భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన జీవితమంతా సామాజిక సమానత్వం, న్యాయం, మరియు స్వేచ్ఛ కోసం అంకితమయ్యింది. ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలి" అని తెలిపారు. అలాగే, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ప్రాతినిధ్యం వహిస్తూ నిరంతరం పని చేస్తూ, సమానత్వ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న చిగిచర్ల అదెప్ప, సాకే రామాంజినేయులు మరియు సాకే చంద్ర మహేష్ గార్లను సభలో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా అధ్యక్షులు ఓబులేసు, గిర్రాజు నగేష్, మైనార్టీ నాయకులు నబీరసుల్, పోతుకుంట రాజు, నారప్ప, జూటూరు వెంకటేష్, మిరియాల అంజి, రాధమ్మ, భాను, శారదమ్మ, నాగరత్నమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యావత్తు ప్రపంచానికే ఆదర్శప్రాయం
### - అంజాద్ బాషా, జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి



**కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 14 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సింగమాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు. కడప, నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి. ఆర్.అంబేద్కర్ అని, ఆయన యావత్ ప్రపంచానికి ఆదర్శనీయమని, మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి లు సంయుక్తంగా పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ వద్దగల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి.. మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి.. చేతులమీదుగా నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.. మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టీ, బి.సి. మైనారిటీ సంఘాల నాయకులు, మహిళ నాయకురాళ్ళు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు





**పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ చిత్తూరు ఏప్రిల్ 14 :** స్థానిక దర్గా సర్కిల్ నందు ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించిన జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, చిత్తూరు నగర పాలక సంస్థ మేయర్ ఆముదా,స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, చూడ చైరపర్సన్ కటారి హేమలత, జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారి జి.చిన్నయ్య, ఆర్డీఓ శ్రీనివాసులు,నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారతదికారి ఎస్.మూర్తి,నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ రాజేష్ కుమారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు (దొరబాబు)మాజీ ఎమ్మెల్యే ఆర్.గాంధీ, డివియంసి సభ్యులు రాజ్ కుమార్, శంకర, ధనశేఖర్, వరలక్ష్మి, రవి, మునస్వామి, విజయ కుమార్, ధనలక్ష్మి, దేవరాజులు, యల్లప్ప, తదితరులు ఉన్నారు.

అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటంతో దర్గా సర్కిల్ నుండి ర్యాలీగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనం వరకు ర్యాలీకొనసాగింది. ఈ ర్యాలీలిలో జిల్లాలోని, ఎస్సీ, ఎస్టీ,బి సి సంఘాల నాయకులు మరియు ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి



**ధర్మవరం, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పూలమాలలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక కళాజ్యోతి సర్కిల్ వద్ద మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు జేవి రమణ. టి. అయుబ్ ఖాన్. మున్సిపల్ నాయకులు ఎం బాబు. ముకుంద. లక్ష్మీ ఓబులేసు. మాట్లాడుతూ ఆయన డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలు వర్ధిల్లాలని భారతరాజ్యాంగ రచయితగా బడుగు బలహీన వర్గాల హక్కులకోసం ఆయన చేసిన కృషి వల్లనే ఈరోజు మనమందరం స్వేచ్ఛగా స్వాతంత్రమును అనుభవిస్తున్నామని. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దాదాపు 60 దేశాల రాజ్యాంగాలను విపులంగాచదివి అన్ని రాజ్యాంగాలకంటే భారతదేశ రాజ్యాంగాన్ని భిన్నంగా రూపొందించడం జరిగిందని భారతదేశంలోని అన్ని కులాల. మతాల. కార్మికుల హక్కులను. కాపాడే విధంగా రాబోయే కాలంలో అధికారపార్టీ లు ఏ కులానికి గాని మతానికి గాని కార్మికులకుగాని బడుగు బలహీనవర్గాలకు గాని నష్టం వాటిల్లే చట్టాలు తీసుకుని రాకూడదని రాజ్యాంగాన్ని పకడ్బందీగా రూపొందించడం జరిగిందని. భారత రాజ్యాంగాన్ని రక్షించాల్సిన అవసరం. అవశ్యకత మనందరిపైన ఉన్నదని. కానీ 2014 నుండి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సంబంధించిన 44 చట్టాలను కేవలం 4 కార్మిక కోడ్స్‌లుగా కుదించడం జరుగుతున్నదని కార్మిక చట్టాలను కుదించడం వలన కార్మికులు అనేక రకాల నష్టాలకు కష్టాలకు గురి కావాల్సి వస్తుందని రాబోయే కాలంలో కార్మికహక్కులను కాలరాసే విధంగా చట్టాలు తీసుకుని వస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి. కార్మికులను రెగ్యులర్ చేయాలని ఇప్పుడు ఉన్నటువంటి ఆప్కాస్ విధానాన్నిరద్దుచేస్తే పర్మినెంట్ చేయాలని. లేనిపక్షంలో కార్మికులకు కలుపుకుని ఐక్య ఉద్యమాలు చేపడుతామని వారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్మినెంట్ కార్మిక సంఘంనాయకులు శ్రీరాములు పుల్లన్న ఆప్కాస్ కార్మిక సంఘం కమిటీ నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వరుస దొంగతనాలు అరికట్టుడానికి ముమ్మర తనిఖీలు





**కమలాపురం పెన్ పవర్ ఏప్రిల్ 14 :** కడప జిల్లాలో ఈ మధ్యకాలంలో వరుసగా జరుగుతున్న దొంగతనాలను అరికట్టుటలో భాగంగా కడప జిల్లా ఎస్పీ సార్ ఉత్తర్వుల మేరకు, కడప డిఎస్పీ పర్యవేక్షణలో, కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్. రోషన్ మరియు కమలాపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎ.విద్యాసాగర్, వారి సిబ్బంది కమలాపురం టౌన్ మరియు చుట్టుపక్కల గల లాడ్జిలను, రైల్వే స్టేషన్ లను, ఇతర అనుమానిత ప్రదేశాలను ఆకస్మిక తనిఖీ చేసి, అనుమానిత వ్యక్తులను విచారించడం అయినది.

ఇందుమూలంగా పోలీస్ అధికారులు ప్రజలకు తెలియ జేయడమేమనగా ప్రజలు తమ ఇంటిని వదిలి వెళ్లే సమయంలో ఇంటిలో బంగారు, నగదు మరియు ఇతర విలువైన వస్తువులు ఉంచకుండా మరియు దొంగతనం జరగకుండా ఉండుటకు తగు జాగ్రత్తలు తీసుకొని అదే సమయంలో భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలను ఏర్పరచుకొని మరియు ఆడవారు తాము ధరించిన బంగారు నగలు స్నాచింగ్ జరగకుండా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకుంటూ పోలీసువారికి సహకరించవలసిందిగా మరియు మీ ఏరియాలలో ఎవరైనా అనుమానితంగా సంచరిస్తే వెంటనే కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సెల్: 9121100529 లేదా కమలాపురం పోలీస్ స్టేషన్ సెల్ :9121100532కు తెలియ జేయవలసిందిగా కోరారు.

## డా.అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం.. జయంతి సందర్భంగా ఘన నివాళి



**కడప పెన్ పవర్ ఏప్రిల్ 14 :** అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈరోజు కడప కొత్త బస్టాండ్ సర్కిల్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఎస్ టి ఎఫ్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు మాట్లాడుతూ ఒక పేద దళిత కుటుంబంలో జన్మించిన అంబేద్కర్ గారు సమాజంలోని అణగబారిన వర్గాల సమాన హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడి అంటరానితనానికి వ్యతిరేకంగా, ఆయన చురుకైన ఉద్యమాల్లో పాల్గొన్నారు అని అన్నారు. మనదేశంలో అంబేద్కర్ పుట్టడం అదృష్టమని ఆయన అన్నారు. ఆయన జీవితం ఒక కన్నీటి సంద్రం అని ప్రతిరోజు పోరాటాల మయమని చుట్టూ అవమానాలు, హేళనలు చేసే సమాజం, అంటరానివాడిగా ముద్ర. ఏం చేద్దామన్నా సమస్యే. ఒక అడుగు ముందు వేసే లోపు వెనక్కి లాగేసేలా వంద అడుగుల కుటిల ప్రయత్నాలు అలాంటి చోట అన్నింటిని మౌనంగా భరిస్తూ పర్వతమంత సహనంతో వెలుగుతూ ఉలి చెక్కిన శిల్పము లా తనను తాను మలసుకుంటూ రాజ్యాంగ నిర్మాతగా మారి ఈ దేశానికి సరైన దిశా నిర్దేశం చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ అని, అలాంటి గొప్ప వ్యక్తి యొక్క ఆశయాలతో యువత ముందుకు పోవాలని రామాంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎఫ్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ తుపాకుల మురళి జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజగోపాల్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి జాన్ సార్, పుల్లన్న సార్ బాలకృష్ణ, ఆలమూరు ప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీరాములు సలాం, సలపాది శ్రీనివాసులు, నాగేంద్ర, విద్యాసాగర్, ప్రసాదు, ఎల్వి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి
### చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి



**తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్14 :** డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించిన తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది, పలువురు అధికారులు, సిబ్బంది కూడా పాల్గొని నివాళులు అర్పించారు.

## ఆర్డీఓ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**తిరుపతి, పెన్ పవర్ ఏప్రిల్14 :** డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక ఆర్డీవో కార్యాలయం నందు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి తిరుపతి ఆర్డీవో రామ్మోహన్ పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో యంయండిఎ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ వేడుకలు



**ధర్మవరం, పెన్ పవర్ ఏప్రిల్ 14 :** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో యంయండీఏ ముస్లిం మైనారిటీ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, అయన జయంతిని యంయండిఎ సభ్యుల నడుమ ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ గారు బడుగు బలహీన వర్గాల వారికి ఆశాజ్యోతి అని, ఎన్నో అవమానాలా తరువాత దేశం తలరాతనే మార్చే రాజ్యాంగంని రచించిన రూప కర్త అని, విద్యను నమ్ముకున్న వారు వివేకవంతులు అని, దళితుల పాలిట దూత అని డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ గొప్పతనం గురించి వారు వివరించారు ఈ కార్యక్రమం యంయండిఎ నియోజకవర్గ అధ్యక్షులు దాదా పీర్ సభ్యులు జిక్రియా, రెహమతుల, ఆనంద్, నారాయణ, సమ్మి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యుల ఆధ్వర్యంలో
## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ధర్మవరం పెన్ పవర్ ఏప్రిల్ 14 :** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణం లోని ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఆఫీస్ నందు బాబాసాహెబ్ డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి, అయన జయంతిని నేషనల్ వైస్ ప్రెసిడెంట్ (లీగల్ సెల్) డాక్టర్. జుకూరు సుమలత మరియు నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (లీగల్ సెల్) డి. విజయ రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సభ్యుల నడుమ చాలా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్. జుకూరు సుమలత మరియు నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (లీగల్ సెల్) డి. విజయ రాఘవేంద్ర మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల వారికి ఆశాజ్యోతి అని, ఎన్నో అవమానాలా తరువాత దేశం తలరాతనే మార్చే రాజ్యాంగం ని రచించిన రూప కర్త అని, విద్యను నమ్ముకున్న వారు వివేకవంతులు అని, దళితుల పాలిట దూత అని డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ గారి గొప్పతనం గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమం లో ఇంటర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (లీగల్ సెల్) డి. విజయ రాఘవేంద్ర మరియు నేషనల్ వైస్ ప్రెసిడెంట్ (లీగల్ సెల్) శ్రీమతి డాక్టర్ జుకూరు. సుమలత మరియు టీమ్ సభ్యులు జుకూరు. జగదీశ్ బాబు, కృష్ణపురం ఆఫ్సర్, చట్ట. రవివర్ధన్, నరేష్, చందు, ప్రభాకర్, షాఫ్రూదిన్, రమణ, పర్వీన్, శ్రీలక్ష్మి, శ్రీదేవి, జానూ, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి



**శ్రీ కాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 14 :** శ్రీకాళహస్తి పట్టణంలో ముస్లిం సోదరులు అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్, నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వాక్ఫ్ మాజీ చైర్మన్ షేక్ సిరాజ్ భాష. మరియు మౌలానా రిహాన్ ముస్లిం నాయకులు అస్లాం. ఎం.ఎస్.మీర్జా. అమీర్ భాష. షోహెల్. మునీర్ భాష. రఫీ. బషీర్. సిగ్గు సోదరుడు. తదితరులు పాల్గొన్నారు.

## డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



(3వ పేజీ తరువాయి) అంశాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు ముఖ్యంగా ఆత్మరక్షణ కొరకు కరాటే, స్విమ్మింగ్ తదితర ఆటల్లో కూడా రాణించాలన్నారు. ఎక్కువ శాతం గ్రూప్ డిస్కషన్స్ లో పాల్గొనడం వల్ల నాయకత్వ లక్షణాలు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. అంబేద్కర్ ముఖ్యంగా బోధించు, సమీకరించు, పోరాడు అనే అంశాలను తెలుపడం జరిగిందని ఆ పదాలను మన జీవితంలో అన్వయించుకోవాలన్నారు. జిల్లాలో డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడానికి పట్టణంలో చాలా స్థలాలను పరిశీలించడం జరిగిందని చివరికి అందరీ సమ్మతితో మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకుముందు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాజకుమారి, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దళిత సంఘాల నాయకులు బాలస్వామి, బాల నాయక్, జీవన్ రాజ్, డివిఎంసి/సఫాయి కర్మచారి ఛైర్మన్ చెన్నమ్మ సభ్యులు మహేశ్వరి, లక్ష్మి, శ్రీరాములు, దామోదర నాగశేషు, లక్ష్మన్న, జాషువ, దేవదానం, భూషణ్, బెనర్జీ, విద్యార్థిని పూజిత డా.బి.ఆర్. అంబేద్కర్ దేశ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు చింతామణి, డిఎఫ్ఓ నాగమునేశ్వరి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డిపిఓ జమీవుల్లా, పరిశ్రమల జిల్లా మేనేజర్ జవహర్ బాబు, కౌన్సిలర్ అనూష తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డా.బి.ఆర్.అంబేద్కర్ నేపథ్యంతో రూపొందించిన జానపద, ఫోక్ డాన్స్ విద్యార్థినిలు ఇచిన నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఇటీవలి వెలువడిన ఇంటర్మీడియట్, వొకేషనల్ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పుస్తకాలను ప్రధానం చేశారు.

## విభిన్న ప్రతిభావంతులు ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలి




(3వ పేజీ తరువాయి) విభిన్న ప్రతిభావంతుల NDFDC కింద 27 లక్షల 55 వేల రూపాయల రుణాలకు సంబంధించిన మెగా చెక్‌ను దివ్యాంగులకు జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మాలోల, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి బి.వినోద్, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించిన "మే ఐ హెల్ప్ యు"



ప్రొద్దుటూరు పెన్ పవర్ ఏప్రిల్ 14 : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా "మే ఐ హెల్ప్ యు" ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు మండల కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పుష్పమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావు గారు పాల్గొని మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ కలలు కన్న సమానత్వ సమాజ నిర్మాణంలో ప్రతి యువకుడి పాత్ర కీలకం. మా ఫౌండేషన్ సేవా మార్గంలో అంబేద్కర్ విలువలను ఆచరణలోకి తేవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్‌కు చెందిన సభ్యులు టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్, ట్రెజరర్ భార్గవ్ సాయి,మనోహర్,రమణాచారి, కృపా అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్ష్మమ్మ, సుమన్ బాబు మరియు తదితరులు సమూహంగా పాల్గొని, డాక్టర్ అంబేద్కర్ గారి ఆశయాల్ని స్మరించుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమం ముగిసింది.

## అతివేగమే ప్రాణాలు తీసింది
## కడపజిల్లా హైవే పై రోడ్ ప్రమాదం, ముగ్గురు మృతి



పెన్ పవర్ ఒంటిమిట్ట ఏప్రిల్ 14 : కడపజిల్లా, ఒంటిమిట్ట మండలం, నడింపల్లి హైవే రోడ్‌పై నేడు సోమవారం గోరంగ రోడ్ ప్రమాదం జరిగింది. వివరాలులోకి వెళ్ళితే.... కడప నుండి తిరుపతికి అతివేగంగా వెళుతున్న ఆర్టీసీ బస్సును అన్నమయ్య జిల్లా, రాజంపేట వైపు నుండి నంద్యాలకు వెళ్తున్న స్కార్పియో, ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సును ఢీకొట్టడం జరిగింది. స్కోర్పియో అతి వేగముతో బస్సును డి కొట్టడం వలన పల్టీలుకొట్టుతు ఒంటిమిట్ట నుంచి పోలీస్ పెట్రోలింగ్ వాహనం ను ఢీ కొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో స్కార్పియో నుజ్జు నుజ్జుకావడం, ఆర్టీసీ బస్సుకు స్వల్పంగా డామేజ్ జరగగా పెట్రోలింగ్ పోలీసు వాహనం ముందు భాగం కొంత దెబ్బ తినడం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రమాద స్థలములో మరణించారు. స్కోర్పియోలో ప్రయాణిస్తున్న వాళ్ళు నంద్యాల జిల్లా హౌసింగ్ బోర్డ్ కాలనీ చెందినవారుగా గుర్తించారు. ఒంటిమిట్ట సీఐ, టీ. బాబు, యస్ఐ, బి.శివ ప్రసాద్‌లు ప్రమాద స్థలానికి చేరుకొని గాయలయిన క్షతగాత్రులను మరియు మృతి చెందిన శవాలను స్కోర్పియోలో నుండి బయటకు తీసి కడప ప్రభుత్వ హాస్పిటలకు పంపించి కేషును నమోదు చేసుకున్నారు. కడపజిల్లా ఏస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతు... హైవే రోడ్ పై ప్రయాణించే వాహనాలు అతి వేగంతొ వెళ్లడం వలన ప్రమాదలు జరుగుతున్నాయని, డ్రైవర్లు మరియు వాహనంలో ఉన్న ప్రయాణికులు తప్పనిసరిగా సిటుబెల్ట్ పెట్టుకోవాలని అలాగే బైక్ వెళ్తున్న వాళ్ళు ప్రతిఒక్కరు హెల్మెట్ పెట్టుకొని ప్రయాణిస్తే మన ప్రాణాలకు హాని ఉండదాన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట పోలీసులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ కర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి.. ఘన నివాళులు..




కడప పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ కర్త భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కడప ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి

**విజయ జ్యోతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు**

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం, కడపలో డా. అంబేద్కర్ ఫోటోకు పూలమాల వేసి ఆయన స్మృతులను గుర్తు చేసుకున్నారు.అంబేద్కర్ గారి ఆశయాలు, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం, భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పాత్రను ప్రతిఒక్కరూ గుర్తుచేసుకుంటూ, సమాజంలో సమానత్వాన్ని స్థాపించేందుకు అందరం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడప అసెంబ్లీ సమన్వయకర్త బండి జకరయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, మూరతోటి విజయకుమార్, మామిళ్ళ బాబు, రహమతుల్లా ఖాన్, ముబారక్ భాషా, రఫీ ఖాన్, చిన్న కుల్లాయప్ప, సంజయకాంత, గౌస్ పీర్, హరిప్రసాద్, సిరాజుద్దీన్, కదిరి ప్రసాద్ గౌడ్, అబ్దుల్ సత్తార్, శ్యామలమ్మ, నాగరత్నగౌడ్, మల్లెం విజయభాస్కర్, అలెక్స్ సురేష్, వెంకటరమణ, శీలం గంగయ్య, వెంకటరమణారెడ్డి, హమీద్, గద్దె సునీత, సిద్ధిక్,ఇనాం, మహేష్, ఓబులేసు, శిఖామణి పాల్గొన్నారు.

## భవిష్యత్తు తరాలు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి : ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పిలుపు





పలమనేరు, ఏప్రిల్ 14, (పెన్ పవర్) : భవిష్యత్తు తరాలు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం పట్టణం నందు అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకలలో అయన పాల్గొన్నారు.పద్మశ్రీ సర్కిల్ నందుగల అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూజలు చేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, టిడిపి నాయకులు కుట్టి,గిరిబాబు,శ్రీధర్, మదన్,ఖాజా,చిన్ని, కిరణ్,సుబ్బు లతో గంగవరం మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**అంబేద్కర్ స్ఫూర్తితో పరిపాలన చేసింది జగన్మోహన్ రెడ్డి మాత్రమే : మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ**

భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో పరిపాలన చేసింది మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అలాగే పేదలకు అన్నదానం కూడా చేశారు. ఈ సందర్భంగా వెంకటేగౌడ మాట్లాడుతూ "భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా,సంఘ సంస్కర్తగా విశేషకీర్తి పొందిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు అందించడం అనేది ఎంతో అభినంద నీయమన్నారు. దేశ వ్యాప్తంగా కాకుండా,ప్రపంచ వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి జరుపుకుంటున్నారన్నారు.

విద్యా, వైద్యంలో ఆయన ఆలోచనలను వైఎస్ జగన్ అమలు చేశారని తెలిపారు.విద్యలో సమూల మార్పులు తీసుకువచ్చి,ఇంగ్లీష్ మీడియం పెట్టారు. వైద్యానికి ఎక్కడా లోటు లేకుండా చేశారు. అలాగే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మించి జాతికి అందించిన వ్యక్తి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని,అంబేద్కర్ ఆలోచన విధానానికి చంద్రబాబు వ్యతిరేకం. చంద్రబాబు దళిత వ్యతిరేకిగా పరిపాలన చేస్తున్నారని, ఆయన చేసే మోసం, అమ్మకాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పలమనేరు పట్టణ రూరల్,గంగవరం మండలాల అధ్యక్షులు హేమంత్ కుమార్ రెడ్డి,బాలాజీ నాయుడు,భాస్కర్ రెడ్డి వైసీపీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ రూపకర్త స్వర్గీయ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారికి ఘన నివాళి : ఎంఎల్ఏ ఆకేపాటి



పెన్ పవర్ అన్నమయ్య ఏప్రిల్ 14 : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా ఆర్ అండ్ బి బంగ్లా యందు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన రాజంపేట శాసన సభ్యులు, అన్నమయ్య జిల్లా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి గారు,పార్టీ నాయకులు కార్య కర్తలు,అభిమానులు,దళిత సంఘ నాయకులు. అనంతరం ఆర్&బి బంగ్లా యందు దళిత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పడు చేసిన సమావేశములో పాల్గొన్న శాసన సభ్యులు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ గారు ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త. ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చొప్ప యల్లారెడ్డి,అన్నమయ్య జిల్లా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ యస్.సి సెల్ అధ్యక్షుడు కమలాకర్,నియోజక వర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యస్.సి అధ్యక్షుడు దాసరి పెంచలయ్య, రాజంపేట మండల యస్.సి సెల్ అధ్యక్షుడు రెడ్డియ్య,పట్టణ యస్.సి సెల్ అధ్యక్షుడు పెంచలయ్య,పార్టీ దళిత సీనియర్ నాయకుడు దండు గోపి, మండల కార్యదర్శి గురు మూర్తి,పట్టణ ప్రధాన కార్యదర్శి సోమ బత్తిన శ్రీనివాసులు, యం.జి పురం ఎంపీటీసీ,మండల కార్యదర్శి మధు బాబు, ఎంఆర్‌పిఎస్. మండల మాజీ కార్యదర్శి గొంటు మణి, పార్టీ సీనియర్ నాయకుడు డీలర్ సుబ్బరామిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పాపినేని విశ్వనాథరెడ్డి రెడ్డి,జిల్లా ఎంప్లాయిస్ మరియు పించర్ల అధ్యక్షుడు దయానంద్, జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు రఘు రామి రెడ్డి,జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు సనిశెట్టి నవీన్, నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు మిరియాల సురేఖ,మండల కన్వీనర్ భాస్కర్ రాజు,పార్టీ పట్టణ కార్య దర్శి రామ్ నగర్ శివ,పార్టీ నాయకులు మిరియం శ్రీవాసులు యాదవ్,చంద్ర,కృష్ణ రెడ్డి, ఉదయ్, కౌన్సలర్ రఘు రామి రెడ్డి,క్రిష్ణయ్యా, కౌన్సలర్ రఫీ, తదితరులు ఉన్నారు.

## విపత్తులలో అగ్నిమాపక సేవలు అభినందనీయం : జిల్లా జడ్జి శ్రీనివాసులు







అనంతపురం పెన్ పవర్ ఏప్రిల్ 14 : విపత్తుల సమయంలో అగ్నిమాపక సేవలు అభినందనీయమని, అగ్నిమాక అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా గోడపత్రికలను జిల్లా జడ్జి జి.శ్రీనివాసులు విడుదల చేశారు. స్థానిక అగ్నిమాపక కార్యాలయంలో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఏడిఎఫ్ఓ లింగమయ్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి జి.శ్రీనివాసులు, ప్రాంతీయ అగ్నిమాపక అధికారి ఎం.భూపాల్ రెడ్డి, జిల్లా అగ్నిమాపక అధికారి వి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ముందుగా 2024 సంవత్సరంలో జరిగిన అగ్నిప్రమాదాలలో ఫైర్ ఫైటింగ్ చేస్తూ మరణించిన అగ్నిమాపక అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ... ఫైర్ సర్వీస్ సభ్యులు అగ్ని తీవ్రతను తగ్గించడంలో కానీ ప్రజల ప్రాణాలను, ఆస్తులను కాపాడడంలో గాని రెస్క్యూ ఆపరేషన్స్ చేయడంలో కానీ మంచి నైపుణ్యతను కనపర్చారన్నారు.

ప్రాంతీయ అగ్నిమాపక అధికారి ఎం.భూపాల్ రెడ్డి మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబై డాక్ యార్డ్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో అసువులు బాసిన వారిని స్మరించుకుంటూ ఏప్రిల్ 14 నుంచి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం అగ్నిమాపక సురక్షిత భారతదేశానికి ఐక్యమవ్వండి అనే నినాదంతో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

జిల్లా అగ్నిమాపక అధికారి వి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఈ వారోత్సవాల్లో భాగంగా 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు వివిధ ప్రాంతాలలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు వాటిని ఎలా నివారించాలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ డెమో ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు.అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే సంప్రదించవలసిన నంబర్స్ 101, 08554-220299, 9963739592 సంప్రదించాలని కోరారు.. అనంతరం ముఖ్య అతిథుల చేత అగ్నిమాపక వారోత్సవాలు గోడపత్రికలు, కర పత్రాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ప్రాంతీయ అగ్నిమాపక అధికారి ఆధ్వర్యంలో ప్ల కార్డులు మరియు బ్యానర్లు పట్టుకొని అగ్నిమాపక శకటాలతో అనంతపురం నగరంలో ర్యాలీ నిర్వహించి, కరపత్రాలు పంచడం జరిగింది. గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర ఫైర్ సర్వీస్ సిబ్బంది, విశ్రాంత సిబ్బంది మరియు అధికారులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రేల్లిస్ స్కూల్ విద్యార్థులు, బాలాజీ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినిలు, ఎస్ ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, ప్రజలు మరియు అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత 135వ జయంతి




పెన్ పవర్ ధర్మవరం రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 14 : సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జ్ సాకే వినయ్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాల తో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా సాకే వినయ్, యసి ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు దాసగాని పల్లి కుళ్లాయప్ప రామ్ ప్రసాద్, గారు మాట్లాడుతు భారత రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రసిద్ధి చెందారు. రాజ్యాంగ రచనలో అణగారిన వర్గాల సామాజిక మరియు ఆర్థిక సాధికారతకు దానిని శక్తివంతమైన సాధనంగా మార్చడంలో ఆయన కృషి ప్రశంసనీయం. 1952లో జరిగిన మొదటి సార్వత్రిక ఎన్నికల తర్వాత, ఆయన రాజ్యసభ సభ్యుడయ్యారు. అదే సంవత్సరం కొలంబియా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పట్టా పొందారు. 1953లో, హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి మరో గౌరవ డాక్టరేట్ కూడా పొందారు. అయన మన దేశ రాజ్యాగం రచించడం మన అందరి అదృష్టం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బియస్పాపి నాయకులు ఓము సాకే హరి యసి జనసంగం నాయకులు ధను నిడిగాళ్ళు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



కమలాపురం పెన్ పవర్ ఏప్రిల్ 14 : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ సర్కిల్ (క్రాస్ రోడ్) దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ఛైర్మన్ జూటూరు విజయ్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కట్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మన ఊరి సేవా సమితి ఛైర్మన్ శీలం శ్రీనివాసులు ట్రస్ట్ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, సుబ్బరాయుడు,సునీల్, మధుసూధన రావు, జిమ్ మెరీన్ ప్రసాద్ నాయకులు స్వచ్ఛంద సేవకులు ఉద్యోగులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి జోహార్ బి ఆర్ అంబేద్కర్ జోహార్ జై భీమ్ జై భీమ్ అంటూ నినాదాలు చేశారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



మైదుకూరు పెన్ పవర్ ఏప్రిల్ 14 : ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి అధ్యక్షతన భారతరత్న డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను జాతీయ సేవా పథక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మొదట ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి న్యాయ కోవిదుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ బాల్యంలో ఎదుర్కొన్న జాతి వివక్షతను అంటరానితనాన్ని మరియు అనేక అవమానాలు ఎదుర్కొని ప్రపంచం గర్వించదగ్గ మేటి సాటి వ్యక్తిగా భీమ్రావు అంబేద్కర్ జీవితం యువతకు ఆదర్శనీయమని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంతో సామాజిక న్యాయాన్ని, దేశ సమగ్రతను చాటిచెప్పిన భారత జాతి ముద్దుబిడ్డ దేశంలోని అన్ని వర్గాలవారికి ఆర్థిక, సామాజిక,విద్య, రాజకీయ రంగాల్లో సమన్యాయం కోసం అతి పెద్ద రాజ్యాంగాన్ని నిర్మించి, అంటరానితనంపై అలుపెరగని పోరాటం చేసి,సమ సమాజ స్థాపన కొరకు తన జీవితాన్నే త్యాగం చేసిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్. బీ.ఆర్.అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్, రాధా రామ్, అనురాధ లక్ష్మి, రామేశ్వర్ రెడ్డి, సుబ్బరాయుడు, అయ్యవారి రెడ్డి, తదితర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం
## అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు






శ్రీ కాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 14 : ఆనాడు ప్రజాస్వామ్య పునాది అంబేద్కర్ ఈనాడు ప్రజల కోసమే సేవలను అందిస్తున్న ఆకలిని , దాహాన్ని తీరుస్తున్న మహోన్నతమైన వ్యక్తి శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వరబాబు ,ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తి ఆలయ పరిసర ప్రాంతాల్లోని 76 మంది యాచకులకు, నిరాశ్రయులకు ఆహార పొట్లాలు పంపిణీ చేసిన సంఘ సేవకులు డాక్టర్ వై.కోటేశ్వర బాబు.

## సమ సమాజ స్థాపనే అంబేద్కర్ ఆశయం-ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ



నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, ఏప్రిల్ 13 : సమ సమాజ స్థాపనే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా సోమవారం నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల విజయశ్రీ,మాజీ ఏఎంసీ ఛైర్మన్ శిరసనం భేటీ విజయభాస్కర్ రెడ్డి,మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ రఫీ, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### వెంకటేశ్వరస్వామి జోలికి వచ్చిన వారు

## ఏమయ్యారో అందరికీ తెలుసు

### గోశాలపై దుష్ప్రచారం మీద ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం



**పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 14 :** అర్బన్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి 12 మందికి 12.15 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గతంలో ఎప్పుడూ లేని విధంగా మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. 12విడుతల్లో కోటి 9లక్షలు అర్బన్ నియోజకవర్గానికి సాయం అందింది. అందులో మైనార్టీలకే సగం సాయం అందింది. గతంలో ఆయన శ్రీవెంకటేశ్వరస్వామిని నల్లరాయి అన్నారు. గోవులు ఎక్కడో చనిపోతే.. టీటీడీ గోశాలలో చనిపోయాయని అంటున్నారు. గోశాల నిర్లక్ష్యం వలన ఒక్క ఆవు కూడా చనిపోలేదు. అక్కడ ఎంత పరిశుభ్రమైన వాతావరణం ఉందో రండి చూపిస్తాం. టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు దీనిపై ఎంక్వైరీ కూడా చేయించారు. హిందువుల మనోభావాలతో అడుకోవద్దు. మీరు ఉండగానే ఇక్కడ నెయ్యి కల్తీ చేశారు..అది ఎంక్వైరీలో తేలింది. గతంలో వెంకటేశ్వరస్వామితో పెట్టుకున్న వారు ఏమయ్యారో అందరికీ తెలుసు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలు ఘనంగా జరగడాన్ని జీర్ణించుకోలేకనే ఇలాంటి దుష్ప్రచారాలు వీరికి కచ్చితంగా స్వామి శాపం తగలక మానదు..ఎమ్మెల్యే దగ్గుపాటి.

## నిస్వార్థ సేవకు నిదర్శనం "బొజ్జల"



**శ్రీ కాళహస్తి. పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 14 :** కుటుంబం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం .. తండ్రి బాటలోనే తనయుడు ,హామీలు అమలు దిశగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అడుగులు.. గోపాలన్న జన్మదినం- నిరుద్యోగ యువతకు వరం.. ఈనెల 15న మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి- టిడిపి నేత లక్కమనేని మధుబాబు.

## ఉద్యోగ భరోసా కల్పిస్తున్న బొజ్జల

### - రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు



**శ్రీకాళహస్తి , పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 14 :** శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలచేత మన్ననలు పొందిన తండ్రికి తగ్గ తనయుడుగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నిరుద్యోగులకు ఉద్యోగ భరోసా కల్పిస్తున్నారని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు పేర్కొన్నారు. తన తండ్రి దివంగత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా శ్రీకాళహస్తిలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తూ, పదుల సంఖ్యలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి. కంపెనీల ప్రతినిధులను ఆహ్వానించి, నిరుద్యోగ యువతకు ద్యోగ అవకాశాలు కల్పించడానికి సుధీర్ రెడ్డి చేస్తున్న గొప్ప కార్యక్రమంలో ఎల్లుండి, అనగా 15-04-2025 వ తేదీన, తొట్టంబేడు గ్రామ సమీపంలోని బైపాస్ వద్ద గల యస్.యస్. కళ్యాణ మండపం దగ్గరకు విచ్చేయమని పలువురు నిరుద్యోగ యువతీ యువకులను కలిసి వివరించారు. మాజీ మంత్రి దివంగత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తన పరిపాలనా కాలంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో అనేక పరిశ్రమలు నెలకొల్పేందుకు కృషి చేసి, శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఉద్యోగ కల్పనా కేంద్రంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కర్ఫీసర్ కోట చంద్రశేఖర్, మైనారిటీ విభాగం నాయకులు సయ్యద్ బాంద్ బాషా, షేక్ జిలానీ, షేక్ రియాజ్, షేక్ అమీర్, ఇనార్, షహార్, మీర్జావలీ, ఫర్హా, యస్టీ విభాగం నాయకులు మునిరాజా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### పేద,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం : కె.వి.పి.ఎస్. నాయకుల పిలుపు



**పలమనేరు ఏప్రిల్ 14, (పెన్ పవర్) :** పేద,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అన్నూరు ఈశ్వర్ పిలుపునిచ్చారు. సోమ వారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలోని గంగవరం మండలం,మేలుమాయి దళితపేటలో అంబేద్కర్ చిత్రపటానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అన్నూరు ఈశ్వర్ పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలను త్యాగాలను స్మరించుకుంటూ,ఆయన స్ఫూర్తి దాయక మైన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని భావిభారత పౌరులకు,భవిష్యత్ తరాలకు,ఆయన అందించిన త్యాగ ఫలాలను అందజేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ గొప్పతనం వలన భారతదేశం ప్రపంచ దేశాల్లో అగ్రగామి దేశాల సరసన ఒకటిగా నిలిచిందన్నారు.దేశం లో నాడు వివిధ వర్గాలుగా విడిపోయిన పరిస్థితులను చక్కదిద్దేందుకు,సమ సమాజ స్థాపనకు, రాజ్యాంగాన్ని రూపొందించి దేశ ప్రజలను ఒకతాటిపై నిలిపి ముందుకు నడిపించిన మేధావి అన్నారు.పేద, బడుగు, బలహీన వర్గాలన్నీ కూడా అందరితో సమానమే అని చాటి చెప్పిన దార్శనికుడన్నారు. ఆయన చూపిన బాటలో మార్గ నిర్దేశకత్వంలో ప్రతి ఒక్కరు పయనిద్దామని పిలుపునిచ్చారు. భావితరాలకు ఆయన అందించిన త్యాగఫలాలను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు శ్రీరాములు,విశ్వనాథ్, ప్రభాకర్,జగన్ మోహన్,హరి గ్రామస్తులు పాల్గొన్నారు.

### ధ్వజావరోహణంతో ముగిసిన శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు

**ఒంటిమిట్ట పెన్ పవర్ ఏప్రిల్ 14 :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో తొమ్మిది రోజుల పాటు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం రాత్రి ధ్వజావరోహణంతో ముగిశాయి. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణ ఘట్టం నిర్వహించారు. గరుడ పటాన్ని అవతనం చేశారు. బ్రహ్మోత్సవాలలో పాలు పంచుకునే వారు సమస్త పాపవిముక్తులై, ధనధాన్య సమృద్ధితో తులతూగుతారని ఐతిహ్యం. విషమృత్యు నాశనం, రాజ్యపదవులవంటి సకల శ్రేయస్సులు పొందుతారని విశ్వాసం. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీ నటేష్ బాబు, సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

### చిత్తూరు కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎంపీ దగ్గుమళ్ళ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్



**చిత్తూరు/పెన్ పవర్/ఏప్రిల్ 14 :** చిత్తూరులోని శ్రీకొదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం నిర్వహించిన శ్రీ సీతారాముల వారి కల్యాణోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావుతో కలిసి పాల్గొన్నారు. ఊరేగింపుగా శ్రీ సీతారాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ మండపంలో జరిగిన శ్రీ సీతారాముల వారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.ఉత్సవ కమిటీ నిర్వాహకులు, అర్చకులు వీరికి వేద ఆశీర్వచనం అందించి, స్వామి వారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వన్నియకుల క్షత్రియ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**శ్రీ కాళహస్తి, పెన్ పవర్, ప్రతినిధి, ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల అనంతరం ఈ పంపిణీ జరిగింది. మొత్తం 46 మందికి రూ.52,72,669లను చెక్కుల రూపంలో అందించారు. వైద్య ఖర్చులకు సంబంధించి సీఎం సహాయ నిధి ద్వారా చెక్కుల అందుకున్న లబ్దిదారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా రంజక పాలన అందించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. ఆయన సారథ్యంలో తామంతా ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం..

### జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత



**అమరావతి పెన్ పవర్ ఏప్రిల్ 14 :** కడప జిల్లా ఒంటిమిట్ట మండలం నడింపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్ సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ముగ్గురు మృతి చెందడంపై ఆమె విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన ఏఆర్ కానిస్టేబుల్ కు దగ్గరుండి మెరుగైన వైద్యమందించాలని ఎస్పీ అశోక్ కుమార్ ను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం ఇన్చార్జి మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. నడింపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం పాలవ్వడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని మంత్రి సవిత వ్యక్తంచేశారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఏఆర్ కానిస్టేబుల్ కు దగ్గరుండి మెరుగైన వైద్యమందించాలని ఎస్పీ అశోక్ కుమార్‌కు మంత్రి సవిత ఫోన్లో ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. మృతుల కుటుంబాలకు ఎక్కడికక్కడ ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఎస్పీ అశోక్ కుమార్ కు మంత్రి సవిత స్పష్టం చేశారు. మృతదేహాలకు త్వరితగతిన పోస్టుమార్టం నిర్వహించి బాధిత కుటుంబాలకు అందజేయాలని ఆదేశించారు. అండగా ఉంటామని మంత్రి సవిత భరోసా ఇచ్చారు.

## రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగ అమలు చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, ఏప్రిల్ 13 :** రాష్ట్రంలో కోటన ప్రభుత్వం అమలు చేస్తున్న రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య డిమాండ్ చేశారు. అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా సోమవారం నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ ఆయన స్థానిక వైసిపి నాయకులతో కలిసి పూలమాలలు వేసిన వాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతిపక్ష పార్టీ నాయకులపై కక్ష సాధింపు చర్యలు తప్ప రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కరువైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ చైర్పర్సన్ కటకం దీపిక, మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి,నాయుడుపేట ఎంపీపీ కోరుకొండ ధనలక్ష్మి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, వైసిపి నాయుడుపేట మండల అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, నాయుడుపేట పట్టణ పార్టీ అధ్యక్షులు కలిగి మాధవరెడ్డి, ఓజిలి మండల పార్టీ అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు ధారా రవి, పి.చంద్రారెడ్డి, కావేరిపాకం అశోక్ కుమార్, చదలవాడ కుమార్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ షబ్బీర్, వైసీపీ నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి, పేట చంద్రారెడ్డి, దశరథరామిరెడ్డి, వరకల చంద్, దక్కిలి కృష్ణయ్య, గంధవల్లి సిద్దయ్య, పేర్నాటి రాహుల్,షేక్ రహంతుల్లా, ముత్యాల రెడ్డి, మెస్ భాస్కర్ రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

### డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తి.. యువత ముందుకు వెళ్ళాలి : జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి





**పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 14 :** ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజంలో గౌరవం పెరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ జి .విద్యాధరి పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ భవనం నందు సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి జి.చిన్నయ్య,ఆర్డీఓ శ్రీనివాసులు,మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు, డివియంసి సభ్యులతో కలసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సాంఘిక సంక్షేమ శాఖ చిత్తూరు జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజంలో గౌరవం పెరుగుతుందని,సమాజంలో స్త్రీలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ముఖ్యంగా చదువు అవసరం అన్నారు.

స్కూల్స్ కళాశాలలో ఆడపిల్లలు చదువుకొనడానికి అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయని బాగా చదువుకోవలన్నారు. పిల్లలకు ఆస్తులు పాస్తులు కంటే చదువు ఇవ్వాలని చదువుతోపాటు సరైన దారిలో వెళ్లాలన్న అవగాహన కలిగించాలన్నారు. ఉద్యోగం లేదా వ్యాపారంలో రాణించాలని ముక్యంగా చదువు ముఖ్యమని తెలిపారు. చదువు కున్న యువతకు వారి నైపుణ్యం ను బట్టి వారికి నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా వారికి ఎందులో నైపుణ్యం కలదు గుర్తించి వారికి శిక్షణ ఇవ్వడం తద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతున్నదన్నారు. డ్వాక్రా సంఘాలలో మహిళలకు రుణాలు తీసుకొని దాని ద్వారా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెంది సమాజంలో గౌరవముగా జీవించాలన్నారు. ప్రతి ఇంటిలో ఒక వ్యాపార మరియు పారిశ్రామిక వేత్తలాగా ఎదగాలని, మనం ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా మనమే పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే స్థాయికి వెళ్లాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సమావేశంలో మాల కార్పొరేషన్ డైరెక్టర్లు, డి వి యం సి సభ్యులు, షెడ్యూల్ కులాల సంఘాల నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జీవిత ఘట్టాలు, ఆయన బడుగు బలహీన వర్గాలకు, దేశానికి చేసిన సేవలు గురించి ప్రసంగించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఒక్క షెడ్యూల్ కులానికి చెందిన వారు కాదని, అన్ని వర్గాల ప్రజలకు చెందిన వారాని అంబేద్కర్ గారు అందరివాడని తెలిపారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు కృషి చేసిన చిరస్మరణీయుడు అంబేద్కర్ గారుని, రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించారని, అంబేద్కర్ అణగారిన వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారని, అంబేద్కర్ చిన్నతంలోనే అంటరానితనానికి గురయ్యారన్నారు.పాఠశాల బయట నుండి చదువుకున్నారని, ఆనాడే ఆయన అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడడం జరిగిందని, బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలపడితేనే వారు సమాజంలో రాణించగలరని, అంబేద్కర్ ముందు చూపు వల్లే నేడు అణగారిన వర్గాలు సమాజంలో గౌరవరంగా జీవిస్తున్నారని తెలిపారు. అంతకుముందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల ఫైన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు పి. యుగంధర్, బాబు, డివిఎంసి సభ్యులు రాజ్ కుమార్, ధన శేఖర్, శంకర్ ,రవి, బాబు, దేవరాజులు ,మునుస్వామి దేవిడ్, సప్తగిరి ప్రసాద్, దాము,ధనలక్ష్మి షెడ్యూల్ కులాల సంఘాల నాయకులు, మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సరదాగా ఈతకెళ్ళి ప్రాణాలు కోల్పోయిన బాలుడు



**పెళ్లకూరు, పెన్ పవర్ ప్రతినిధి, ఏప్రిల్ 13 :** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం. రావులపాడు గ్రామం నందు నలజాం పూర్ణచంద్రరావుకు ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు పోతన తేజ, చిన్న కుమారుడు నలజాం నంద గోపాల్ టెన్త్ పరీక్షలు పూర్తవడంతో వేసవి సెలవుల్లో తన అమ్మమ్మ ఊరైన వెంకటగిరి మండలం కలవలపూడి కు వెళ్ళాడు. స్నేహితులతో కలిసి సోమవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో సరదాగా ఈతకి వెళ్లి తనకు ఈత రాకున్నా నడుముకు డబ్బా సహాయంతో బావిలోకి దూకాడు. డబ్బా దారం తెగిపోవడంతో ఈత రాక బాలుడు బావిలో మునిగిపోయాడు. తనతో వెళ్లిన స్నేహితులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా గ్రామ ప్రజలు, వెంకటగిరి పోలీసులు, రెవెన్యూ సిబ్బంది బావి దగ్గరకు చేరుకున్నారు. బావి చెరువు గట్టు కింద ఉండడంతో నీళ్లు మోటార్ల సహాయంతో ఎంత తోడినా తరగక పోవడంతో ఉదయం 10 నుంచి సాయంత్రం ఆరు వరకు అష్ట కష్టాల మీద శ్రమించి ఎంత ప్రయత్నం చేసిన నీళ్లు తరగలేదు. తొండమనాడు గజ ఈత గాళ్ళకు సమాచారం ఇవ్వగా వెంటనే వారు రంగంలోకి దిగి బావిలో బురద లో కురుకుపోయిన బాలుడిని బయటకు తీశారు. స్వగ్రామమైన రావులపాడుకు మృతదేహాన్ని తరలించారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## అంబేద్కర్‌కు రాజ్య సభ మాజీ సభ్యులు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి నివాళి



**వేంపల్లి పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 14 :** రాజ్యాంగ పరిరక్షణే నేటి ప్రతి భారతీయుని కర్తవ్యమని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లిలో స్వర్గీయ అంబేద్కర్ 134వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ స్వయం కృషి,స్వీయ ప్రతిభతో అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత అయ్యారన్నారు. కుల వ్యవస్థ నిర్మూలన కోసం కులాంతర వివాహాలను ఆయన ప్రోత్సహించారు. స్వయంగా తానే శారదా కబీర్ అనే బ్రాహ్మణ మహిళను రెండవ వివాహం చేసుకున్నారు. అంబేద్కర్ అందరి వాడు.కానీ కొందరు పనిగట్టు కొని ఆయనను కొందరివాడుగా ప్రచారం చేస్తున్నారు.ఇది ఆయన ప్రతిష్టను తగ్గించడమే అవుతుంది అన్నారు.

ఆయన సారథ్యం లో రచింపబడిన భారత రాజ్యాంగ సౌధం ప్రజా స్వామ్యం,లౌకిక వాదం, సామ్యవాదం, గణతంత్ర రాజ్యం అనబడే నాల్గు స్థంభాల మీద,న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనబడే నాల్గు దూలాల మీద నిర్మించబడింది. కాంగ్రెస్ పార్టీ ఇన్నాళ్లు ఈ రాజ్యాంగ సౌధాన్ని కాపాడుతూ వచ్చింది. కానీ మోడీ పాలనలో ఈ స్థంభాలు,దూలాలు బీటలు వారుతున్నాయ్.ఇలాగే కొనసాగితే భారత రాజ్యాంగ సౌధం కూలిపోతుంది. కాబట్టి భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి భారతీయుడు అంబేద్కర్ సాక్షిగా అంకితం,పునరంకితం కావాలని తులసి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు డా. సుబ్రహ్మణ్యం, అమర్ నాథ్ రెడ్డి,ఉత్తన్న,నాగ రాజు, రమణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థినీలు బాగా చదువుకోవాలి.. భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**పెన్ పవర్ అనంతపురం రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 14 :** సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం 1, 2ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడున్న భారత రాజ్యాంగ నిర్మాత, "భారతరత్న" డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్వయంగా ప్లేట్ పెట్టుకొని వడ్డించుకుని విద్యార్థినీలతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. అక్కడున్న రెండు బాలికల వసతి గృహాల్లో చెరొక వసతి గృహంలో విద్యార్థినీలతో కలిసి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీలు బాగా తిని ఆరోగ్యంగా ఉండాలని, క్రీడలు ఆడాలని, ప్రతిరోజు న్యూస్ పేపర్ చదవాలన్నారు. ప్రతిరోజు డైరీ రాయాలని సూచించారు. ఇక్కడ చదివింది ఐదు, పదేళ్ల తర్వాత మీకు గుర్తుంటుందని, భవిష్యత్తులో బాగా ఉపయోగపడుతుందని, అందరూ బాగా చదువుకోవాలని, అందరికీ ఆల్ ద బెస్ట్ చెప్పారు. 18 సంవత్సరాల లోపల ఎవరూ పెళ్లి చేసుకోరాదని, ఎవరికైనా పెళ్లి చేసుకోవాలని ఇంట్లో వాళ్ళు చెబితే వెంటనే వార్డెన్ కి తెలియజేయాలని, అప్పుడు మేము ఏం జరిగిందని తెలుసుకుని మీకు అవసరమైన సహాయం చేస్తామన్నారు. భవిష్యత్తులో విద్యార్థినీలు జాబు ఎక్కడ వచ్చినా, మంచి ఉద్యోగం ఎక్కడ దొరికినా వెళ్లాలని, మంచిగా కష్టపడి పని చేయాలన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని, భవిష్యత్తు కోసం ఇప్పుడే నుంచే ప్రణాళిక వేసుకొని చదువుకోవాలన్నారు. హాస్టల్స్ లో అవసరమైన అదనపు టాయిలెట్స్ ఏర్పాటుకు చర్య. అంతకుముందు విద్యార్థినీలతో జిల్లా కలెక్టర్ సరదాగా మాట్లాడారు. వారిలో స్ఫూర్తినింపారు. మీరు ఎప్పటి నుంచి హాస్టల్‌లో ఉంటున్నారు, ఇక్కడ మీరు ఏం చేస్తారు, హాస్టల్ ఎలా ఉంది, స్టడీ అవర్స్ లో చదువుకుంటున్నారా, ఇష్టమైన, కష్టమైన సబ్జెక్టులు ఏవి, మీ ఫేవరెట్ ఫుడ్ ఏంటి, ఎవరితోనైనా గొడవ పడుతున్నారా, పెద్దయ్యాక ఏం చేస్తారు, హాస్టల్లో సరిగా వంట చేస్తున్నారా, ఎప్పుడైనా ఊరికి వెళ్లాలని అనుకుంటున్నారా, హాస్టల్లో ఇంకా ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుంది, మొక్కలకు నీరు పోస్తున్నారా, సీనియర్స్ బాగా చూసుకుంటున్నారా, హాస్టల్లో తాగడానికి నీరు ఉందా, స్నానం చేయడానికి వేడి నీళ్లు వస్తాయా, మరుగుదొడ్లు, బాత్రూంలు సరిపోతాయా, ఇంకా కావాలా, ఇంకా ఎన్ని కావాలి, న్యూస్ పేపర్స్ చదివారా, ఎవరి వద్దనైనా ఫోన్స్



ఉన్నాయా, పెద్దయ్యాక ఏమవుతారు, తదితర వివరాలను విద్యార్థినీలతో జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వారికి మంచిగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాధిక, హాస్టల్ వార్డెన్లు అనిత, వసంత, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి ఏబీవీ...

**రాజమండ్రి, ఏప్రిల్ 14, పెన్ పవర్:** ఏపీ మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు సంచలన ప్రకటన చేశారు. తాను రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు మనసులోని మాట బయటపెట్టారు. రాజకీయాల్లోకి రావాలని అనిపించిందని, అందుకే రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు. మెరుగైన సమాజం కోసం పాటు పడేందుకే వస్తున్నట్లు తెలిపారు. అంతేకానీ పదవులు ఆశించి మాత్రం కాదన్నారు.మాజీ సీఎం జగన్‌తో తనకు ఎలాంటి విభేదాలు, వ్యక్తిగత కక్షలు అస్సలు లేవన్నది ఆయన మాట. జగన్ అక్రమాలను కచ్చితంగా బయటకు తెస్తానని కుండబద్దలు కొట్టేశారు. కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కోడికత్తి శ్రీను కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ ఐపీఎస్ అధికారి మాట్లాడారు. ఊహించలేని విధంగా విధ్వంసం జరిగిందన్నారు. గడిచిన ఐదేళ్లు ఊహించని డ్యామేజ్ జరిగిందన్నారు.జగన్ పార్టీ, పునాదులు నేరాలు, హత్యలు, అవినీతి, అరాచకం,అణిచివేత పునాదులపై నిర్మించారన్నారు. రాజకీయాలంటే కేవలం సంపాదన, అడ్డు వచ్చినవారిని అణిచివేయడమేన్నారు. ప్రజల గురించి ఆయనకు ఏమాత్రం పట్టలేదన్నారు. వయస్సు వచ్చిన దగ్గర నుంచి రాజకీయాల్లోకి వచ్చిన వరకు ఆయన చేసిన పనులన్నీ ఇవేనన్నారు.ఆయనలాంటి మనసత్వం ఉన్నవారిని, సభ్యత సంస్కారం లేని వారిని పెంచి పోషిస్తారని, అలాంటి వారికే ప్రమోషన్లు సైతం ఇస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నేతలు ఇళ్లు, ఆఫీసులపై దాడి చేసిన వారికి మాత్రమే ప్రమోషన్ ఆయన ఇస్తారని గుర్తు చేశారు. ప్రజాలను కుల, మత వర్గాలుగా విభజించి తన దోపిడీని సాగించాలనే ఆలోచనున్న వ్యక్తిని అన్నారు. ఆయన్ని అనుసరిస్తే సమాజం ఎటువైపు వెళ్తుందో ఊహించలేమన్నారు.జగన్ అధికారంలోకి రాకముందు బలైన వ్యక్తి కోడి కత్తి శ్రీను అని చెప్పారు ఏబీవీ. దళిత యువకుడి జీవితాన్ని చిదిమేసిన వ్యక్తి జగన అని అన్నారు. ఆ కేసుకు సంబంధించి ముఖ్యమైన పత్రాలు ఆయన మీడియాకు అందజేశారు. కోడికత్తి శ్రీను వ్యవహారం మాత్రమే కాదని, ఎన్నో విషయాల్లో ఆయన స్వభావం బయటపెట్టుకున్నారని వివరించారు. సమయం వచ్చినప్పుడు ప్రజలు, మీడియా ముందు చెబుతానని వెల్లడించారు. ఆయన మాటల వ్యవహారశైలిని గమనించినవాళ్లు మాత్రం అయితే జనసేన, లేకుంటే బీజేపీలో చేరడం ఖాయమని అంటున్నారు. 2014-19 మధ్యకాలంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా వ్యవహరించారు ఏబీ వెంకటేశ్వరరావు. అయితే జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక ఆరోపణలతో ఆయన్ని సస్పెండ్ చేసింది. గడిచిన ఐదేళ్లు జగన్ ప్రభుత్వంపై పోరాటం చేశారు ఆయన. పదవీ విరమణకు ముందు ఉదయం డ్యూటీలో జాయిన్ అయి సాయంత్రం రిటైర్ తీసుకున్నారు.

# మంత్రుల పేషీలపై అవే కళ్లు
## వారిని వదిలించుకోవాలని వార్నింగ్

**విజయవాడ, ఏప్రిల్ 14, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రుల పేషీలపై ఒక కన్నేసి ఉంచారు. నిరంతరం నిఘా పెట్టారు. మంత్రుల పేషీల్లోని ఓఎస్డీలు, పీఏలు, పీఎస్ లపై ఆరోపణలు వెల్లువెత్తుతుండటంతో వారిపై చర్యలకు దిగుతున్నారు. నేరుగా ఆయన రంగంలోకి దిగి వారిని తొలగించేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే మంత్రి కొల్లు రవీంద్ర ఓఎస్డీపై అవినీతి అరోపణలు రావడంతో అతనిని తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇంటలిజెన్స్ నివేదికలను ఎప్పటికప్పుడు తెప్పించుకుంటూ మంత్రుల పేషీల్లో ఏమాత్రం అవినీతి జరుగుతున్నప్పటికీ వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. అవినీతిని సహించేది లేదని, అవినీతికి పాల్పడితే ఎవరిని ఉపేక్షించేది లేదని చంద్రబాబు తరుచూ హెచ్చరిస్తూనే ఉన్నారు. అధికారిక వర్గాల్లో అవినీతి జాఢ్యం అధికంగా ఉందని, వైసీపీ హయాంలో ఈ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు మారాలన్నారు. అయినా, కొంతమంది అధికారులు మారినట్లు కనిపించడం లేదు. ఈ క్రమంలోనే ఆ అధికారుల తీరుపై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది.కొంతమంది మంత్రుల ఓఎస్డీ, పీఎస్ , పీఏలపై అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై నిఘా వర్గాల నుంచి ఎప్పటికప్పుడు చంద్రబాబు నివేదిక తెప్పించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే మంగళవారం ఏపీ కేబినేట్ సమావేశం జరగనున్న నేపథ్యంలో మంత్రుల పేషిలో కొనసాగుతున్న అవినీతి వ్యవహారంపై చర్చించనున్నట్లు తెలుస్తోంది.ముఖ్యమంత్రి హెచ్చరించినా కొంతమంది మంత్రుల సిబ్బంది ప్రవర్తనలో మార్పు లేకపోవడంతో చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మంత్రి కొల్లు రవీంద్ర ఓఎస్డీపై అవినీతి ఆరోపణలు రావడంతో అతని తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గతంలోనూ హోంమంత్రి అనిత పీఏపై ఫిర్యాదులు రాగానే విధుల నుంచి తొలగించాలని ఆదేశించారు. మరికొంతమంది మంత్రుల సిబ్బందిపై ఆరోపణలు వస్తుండటంతో కేబినేట్ భేటీ సందర్భంగా సిబ్బందిపై నిఘా ఉంచడం, అవినీతిని అరికట్టే చర్యలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.కొందరు మంత్రులు హెచ్చరించినా వినకపోవడంతో వారిపై నేరుగా చర్యలకు దిగుతున్నారు.గతంలోనూ హోంమంత్రి వంగలపూడి అనిత పీఏపై ఫిర్యాదులు రావడంతో వెంటనే విధుల నుంచి తొలగించాలని చంద్రబాబు ఆదేశించారు. ఇంకా అనేక మంది మంత్రుల పేషీల్లో ఓఎస్డీలు, పీఏలు, పీఎస్ లు చేతివాటం ప్రదర్శిస్తున్నారన్న నిఘా సంస్థల నివేదికలతో చంద్రబాబు నాయుడు మంత్రులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. గుడ్డిగా వారిని నమ్మవద్దని, వారిపై ఒక కన్నేసి ఉంచాలని చెబుతున్నప్పటికీ వారిపై ఎక్కువగా ఆధారపడుతున్న మంత్రుల పేషీల్లోనే ఈ రకమైన తతంగం జరుగుతుందని గుర్తించారు. దీంతో మంత్రులకు తెలియకుండానే వారి పేషీల్లోని సిబ్బందిని తొలగిస్తున్నట్లు జీఏడీ నుంచి ఆదేశాలు అందతుండం విశేషం.ఈ విషయంపై మంగళవారం జరిగే మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు మరోసారి మంత్రులకు క్లాస్ పీకే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంత్రులు కేవలం తమ శాఖపైన దృష్టి పెట్టడమే కాకుండా తన పేషీలో ఏ: జరుగుతుందన్నది ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ జాగ్రత్తగా లేకపోతే వారు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తారని చంద్రబాబు కేబినెట్ మీటింగ్ లో గట్టిగా చెప్పనున్నారు. ఇప్పటికే కొందరు మంత్రుల ఓఎస్డీలు, పీఏలు, పీఎస్ లపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన నివేదికలను కూడా మంత్రుల ముందు ఉంచనున్నారు. ఇలా ఉపేక్షించుకుంటూ వెళితే మంత్రులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్న హెచ్చరికలు చంద్రబాబు జారీ చేయనున్నారు. దీంతో ఏ మంత్రులకు క్లాస్ పీకుతారన్నది ఉత్కంఠగా మారింది.

# ముందుకా... వెనక్కా...
## నిలిచిపోతున్న ఇంటర్నేషనల్ సర్వీసులు

**విశాఖపట్టణం, ఏప్రిల్ 14, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నం నుంచి కొన్ని అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిపివేశారు. మరికొన్ని అంతర్జాతీయ విమన సర్వీసులు ఇతర ప్రాంతాలకు తరలించారు. ఈ పరిణామం విశాఖపట్నం అభివృద్ధిపై ఇది తీవ్ర ప్రభావం పడనుందని విశాఖ వాసులు అభిప్రాయపడుతున్నారు.రాష్ట్రానికి, అందులోనూ ఉత్తరాంధ్రకు చెందిన వ్యక్తి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఇలాంటి పరిణామం చోటుచేసుకోవడం పట్ల ఆ ప్రాంత వాసులు విమర్శలు గుప్పిస్తున్నారు. సోషల్ మీడియా వేదికంగా విశాఖపట్నం అభివృద్ధిపై ప్రశ్నలు కురిపిస్తున్నారు. శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన బాధ్యతలు చేపట్టిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన కనెక్టటవిటీపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీకి దుబాయ్ విమానం తీసుకొస్తామని, వియత్నాం నుంచి సర్వీసు తీసుకొస్తామని అన్నారు. అలాగే దేశంలోని అన్ని ప్రాంతాలకు విశాఖపట్నం నుంచి విమాన సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు.కానీ ఇప్పుడు ఆయన ప్రకటనకు విరుద్ధంగా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వైజాగ్ నుంచి బ్యాంకాక్, కౌలాలంపూర్ (మలేషియా) సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. వైజాగ్ నుంచి దుబాయ్ సర్వీస్ విజయవాడకు వెళ్లిపోయింది. వియత్నాం సర్వీస్ హైదరాబాద్‌కు వెళ్లిపోయింది. జాతీయ, అంతర్జాతీయ సర్వీసులతో కళకళలాడుతున్న వైజాగ్ ఎయిర్‌పోర్టు, ఇప్పుడు అంతర్జాతీయ సర్వీసులు నిలిపివేయడంతో వెలవెలబోతుందని అక్కడి వారు తెలిపారు.

**మే 1 నుంచి నిలిచిపోనున్న సర్వీసులు**

కరోనా తరువాత అంతర్జాతీయ సర్వీసులు వైజాగ్ నుంచి అవసరమని భావించిన అప్పటి ప్రభుత్వం సింగపూర్ సర్వీస్‌ను మొదల పెట్టింది. విశాఖ నుంచి ఎయిర్ ఏసియా సంస్థ 2023 ఏప్రిల్ 9న బ్యాంకాక్‌కు, 2024 ఏప్రిల్ 26న కౌలాలంపూర్ (మలేషియా)కు అంతర్జాతీయ సర్వీసులను ప్రారంభించింది. బ్యాంకాక్ సర్వీసులో ప్రతిరోజూ దాదాపు 200 మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తున్నాయి. కౌలాలంపూర్ సర్వీస్ ప్రతి రోజూ 150 నుంచి 200 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు.అయితే ఈ రెండు సర్వీసులను మే 1 నుంచి నిలిపేస్తున్నట్లు ఎయిర్‌ఏసియా సంస్థ ప్రకటించింది. ఇక నుంచి వైజాగ్ నుంచి ఒకే ఒక్క సింగపూర్ సర్వీస్ నడవనుంది. విశాఖ నుంచి దుబాయ్‌కు విమాన సర్వీసు నిర్వహించేందుకు సిద్ధం కాగా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో విజయవాడ నుంచి ప్రారంభించింది. వైజాగ్ నుంచి వియత్నాంలోని ప్రధాన నగరం హోచిమిన్ సిటీకి ఈ ఏడాది సర్వీసు ప్రారంభిస్తామని వియట్‌జెట్ ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. అయితే ఈ సర్వీస్ హైదరాబాద్ నుంచి ప్రారంభించారు.

# ఎంబీబీఎస్ పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్

**విజయవాడ, ఏప్రిల్ 14, పెన్ పవర్:**
ఎంబీబీఎస్ పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్ చోటు చేసుకుంది. విజయవాడ సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో వారంలోనే రెండోసారి మాల్‌ప్రాక్టీస్ బయటపడింది. దీంతో పరీక్షల నిర్వహణలో జరిగిన లోపంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే డబ్బులు కూడా చేతులు మారాయని ఆరోపణలు వస్తున్నాయి.విజయవాడలోని సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో జరిగిన ఎంబీబీఎస్ మూడో సంవత్సరం పార్ట్-1 కమ్యూనిటీ మెడిసిన్ పరీక్షలో మాల్ ప్రాక్టీస్ జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు పట్టుపడ్డారు. వారి హాల్ టిక్కెట్లు, గుర్తింపు కార్డులు, సమాధానాల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని మాల్ ప్రాక్టీస్ కమిటీకి పంపారు. వారు మాల్ ప్రాక్టీస్ కమిటీ ముందు విచారణకు హాజరుకానున్నారు.సరిగ్గా మూడు రోజుల క్రితమే సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలోనే ఎంబీబీఎస్ చివరి సంవత్సరం జనరల్ మెడిసిన్ పరీక్షలో మాల్ ప్రాక్టీస్ చోటు చేసుకుంది. పరీక్షలు రాస్తున్న సమయంలో ముగ్గురు విద్యార్థులు జేబుల్లో స్లిప్పులు ఉన్నాయి. వాటిని గుర్తించిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఉన్నతాధికారులు హాల్ టికెట్లు, గుర్తింపు కార్డులు,



సమాధానాల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని మాల్ ప్రాక్టీస్ కమిటీకి పంపారు. ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీకి చెందిన ఇద్దరు, నిమ్రా మెడికల్ కాలేజీకి చెందిన ఒకరు స్లిప్‌లతో మాల్ ప్రాక్టీస్ చేశారు. ఆ ముగ్గురు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ కమిటీ ముందు హాజరయ్యారు. ఇంకా ఈ ఘటన మరవకముందే తాజాగా శనివారం మరో ఘటన చోటు చేసుకుంది. విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది.రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీకి అనుబంధంగా ఉన్న అన్ని గవర్నమెంట్ మెడికల్ కాలేజీల్లో పరీక్షలు జరుగుతున్నాయి. అయితే విజయవాడలోని సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో వరుసగా మాల్‌ప్రాక్టీస్ ఘటనలు వెలుగు చూస్తున్నాయి. అయితే పరీక్షలకు ఎగ్జామినర్లు, పరిశీలకులు, ఇన్విజిలేటర్లుగా వైద్యులు కానివారిని నియమించారని ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. శనివారం జరిగిన ఎంబీబీఎస్ మూడో సంవత్సరం పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడ్డారు. సెల్‌ఫోన్‌లు పరీక్ష కేంద్రంలోకి తీసుకెళ్లడంతోనే మాల్ ప్రాక్టీస్ జరుగుతుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పరీక్షల నిర్వహణలో కూడా లోపాలు ఉన్నాయని కొందరు అంటున్నారు. దీనిపై స్పందించిన రిజిస్ట్రార్ రాధికారెడ్డి మాల్ ప్రాక్టీస్ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తామని, ఎగ్జామినర్లకు మెమోలు ఇస్తామని అన్నారు. ఇక నుంచి యూనివర్శిటీ నుంచి డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు పంపి ప్రశ్నాపత్రాలు లీక్ కాకుండా చూస్తామని అన్నారు. బాధ్యతలపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే ఇటీవలి పారా మెడికల్ కోర్సుల పరీక్షల్లోనూ మాల్ ప్రాక్టీస్ జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తాయి.

# మళ్లీ కీలకంగా సజ్జల



**విజయవాడ, ఏప్రిల్ 14, పెన్ పవర్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆ పార్టీ రాజకీయ వ్యవవహారాల కమిటీని పునర్ వ్యవస్థీకరించారు. కీలక నేతగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డిని చైర్మన్ గా ప్రకటించారు. మరో 33 మంది సభ్యులను ప్రకటించారు. ఈ కమిటీ నిర్ణయాల ద్వారా పార్టీ కార్యక్రమాలు ఖరారు అవుతాయి. నిజానికి వైసీపీలో పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ మొదటి నుంచి ఉంది. ఇది ఓ రకంగా పొలిట్ బ్యూరో లాంటిది. కానీ సమావేశాలు జరిగినట్లుగా పెద్దగా సమాచారం బయటకు రాదు. పార్టీ పదవులు ఇవ్వాలనుకున్న సీనియర్లకు ఇందులో సభ్యులుగా నియమించేవారు. అయితే అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డితో పాటు సజ్జల రామకృష్ణారెడ్డి తీసుకునే నిర్ణయాలతో పార్టీ కార్యక్రమాలు నడిచిపోయేవి. ఇప్పుడు పార్టీని బలోపేతం చేసే లక్ష్యంతో పీఏసీని ఏర్పాటు చేసినట్లుగా వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.పార్టీని నడిపించే ఈ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీకి సజ్జల రామకృష్ణారెడ్డిని ఇంచార్జ్ గా నియమించడం ఆసక్తికరంగా మారింది. జగన్మోహన్ రెడ్డి ఓ కోటరీలో ఉండిపోయారని.. ఆ కోటరీకి సజ్జల రామకృష్ణారెడ్డి నేతృత్వం వహిస్తారన్న ఆరోపణలు కొంత కాలంగా వస్తున్నాయి. అయితే జగన్మోహన్ రెడ్డి మాత్రం ఈ ఆరోపణలను పరిగణనలోకి తీసుకోలేదు. మళ్లీ సజ్జల రామకృష్ణారెడ్డికే ప్రాధాన్యం ఇచ్చారు. ఇప్పుడు పార్టీలోని ఆయన వ్యతిరేకులు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. జగన్మోహన్ రెడ్డి ఎక్కువగా బెంగళూరుకే పరిమితమవుతున్నారు. వారంలో రెండు, మూడు రోజులు మాత్రమే తాడేపల్లి నివాసానికి వస్తున్నారు. పార్టీ వ్యవహారాల్లో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో సజ్జల రామకృష్ణారెడ్డినే మిగతా అన్ని విషయాలు చూసుకునేందుకు వీలుగా పీఏసీకి కన్వీనర్ పదవి ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రధాన సలహాదారుగా సజ్జల ఉన్నారు. పార్టీని, ప్రభుత్వాన్ని నడిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించేవారు. అయితే ఆయన తీరు వల్లనే పార్టీ ఓడిపోయిందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. కోటరీ పేరుతో జగన్ కు అత్యంత సన్నిహితుడు అయిన విజయసాయిరెడ్డి పార్టీ వీడటంతో సజ్జల రామకృష్ణారెడ్డికి ఎదురు లేకుండా పోయింది. ఆయన పార్టీలో కీలక నేతగా ఉన్నారు. ఆయన చెప్పిందే వేదమని.. జగన్మోహన్ రెడ్డి కూడా ఆయనను కాదనలేని పరిస్థితి వచ్చిందన్న అభిప్రాయం వైసీపీలో వినిపిస్తోంది. విజయసాయిరెడ్డి ఉక్కపోత తట్టుకోలేక బయటకు వచ్చారు.. ఇప్పుడు సజ్జలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఇష్టం లేని మరికొంత మంది నేతలు కూడా బయటకు వస్తారన్న ప్రచారం జరుగుతోంది. జగన్ ను నేరుగా కలవడానికి నేతలకు అవకాశం లేదు. సజ్జల ద్వారానే జరగాలి. ఆయన తమను జగన్ వద్దకు పోనివ్వడం లేదని చాలా మంది ఫీలవుతున్నారు. వీరు బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

# 6 లైన్ రోడ్డుగా నేషనల్ హైవే 65



**విజయవాడ, ఏప్రిల్ 14, పెన్ పవర్:**
హార్బర్లను నేషనల్ హైవేలకు అనుసంధానం చేయాలనే ప్రతిపాదనలు ఇటీవల తెరపైకి వచ్చాయి. దీంట్లో భాగంగా.. విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదానిరి విస్తరించనున్నారు. దీంతో ఈ మార్గంలో ఉన్న ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది. విజయవాడ- మచిలీపట్నం నేషనల్ హైవే 65ని ఆరు వరుసలుగా విస్తరించేందుకు.. ఎన్‌హెచ్‌ఏఐ కార్యాచరణ ప్రారంభించింది. జాతీయ రహదారులను నౌకాశ్రయాలకు అనుసంధానం చేసే ప్రాజెక్టులో భాగంగా.. ఈ రహదారిని మచిలీపట్నం పోర్టు వరకూ విస్తరిస్తారు. ఇందుకోసం సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేస్తున్నారు. విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు జాతీయ రహదారి 63 కిలో మీటర్ల మేర ఉంది. దీంట్లో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కంకిపాడు- ఉయ్యూరు మధ్య చలివేంద్రపాలెం సమీపంలో క్రాస్ అవుతుంది. 2.చలివేంద్రపాలెం నుంచి మచిలీపట్నం వరకు 44 కిలోమీటర్ల మేర ప్రస్తుతమున్న 4 వరుసల రోడ్డును ఆరు వరుసలుగా విస్తరిస్తారు. మచిలీపట్నం సమీపంలో ఒంగోలు- కత్తిపూడి జాతీయ రహదారి రెండు వరుసలుతో ఉంది. దీన్ని మాచవరం రైస్‌మిల్లు వరకు 4 కిలోమీటర్లు నాలుగు వరుసలుగా విస్తరిస్తారు.మాచవరం రైస్ మిల్లు వద్ద నుంచి పోర్టుకు 3.7 కిలోమీటర్లను నాలుగు వరుసలతో కొత్తగా రహదారిని నిర్మిస్తారు. వీటిలో ఆరు వరుసలుగా విస్తరించనున్న 44 కి.మీలతోపాటు 3.7 కి.మీ. మేర నాలుగు వరుసల హైవే నిర్మాణాన్ని ఎన్‌హెచ్‌ఏఐ చేపడుతుంది.ఒంగోలు- కత్తిపూడి హైవేలో 4 కిలోమీటర్ల మేర విస్తరించే పనులను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) పర్యవేక్షిస్తుంది. ఈ రహదారికి చెందిన డీపీఆర్ తయారీ బాధ్యత చైతన్య, ఎంఎస్ పార్క్ జేవీ సంస్థకు అప్పగించారు.విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు ఉన్న హైవేలో.. ఓఆర్ఆర్ క్రాస్ అయ్యే ప్రాంతం నుంచి మాత్రమే రహదారిని విస్తరించనున్నారు..విజయవాడలోని బెంజ్ సర్కిల్ నుంచి పోరంకి, పెనమలూరు కూడలి, కంకిపాడు మీదుగా చలివేంద్రపాలెం వరకు 19 కిలోమీటర్ల మేర ఉన్న మార్గాన్ని ఆరు వరుసలుగా విస్తరించడంపై ఇంకా స్పష్టత లేదు.విజయవాడ నగర పరిధిలో వాహన రద్దీ ఈ పరిధిలోనే ఎక్కువగా ఉంటుంది. హైవే నుంచి పోర్టు కనెక్టివిటీకి ఎన్‌హెచ్‌ఏఐ ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఓఆర్ఆర్ క్రాస్ అయ్యే ప్రాంతం నుంచే పోర్టుకు అనుసంధానంపై ప్రస్తుతం దృష్టిపెట్టినట్టు అధికారులు చెబుతున్నారు.హైవే విస్తరణతో రోడ్డు వెడల్పు అవుతుంది. దీనివల్ల ట్రాఫిక్ సాఫీగా సాగుతుంది. వాహనాల రాకపోకలు సులువుగా ఉండటం వల్ల ప్రయాణ సమయం తగ్గుతుంది.విజయవాడ - మచిలీపట్నం మధ్య వాణిజ్య సంబంధాలు మెరుగుపడతాయి. సరుకు రవాణా సులువుగా, త్వరగా జరుగుతుంది ఇది వ్యాపారాలకు లాభదాయకం.మచిలీపట్నం సమీపంలోని మంగినపూడి బీచ్ వంటి పర్యాటక ప్రాంతాలకు వెళ్లడం సులభమవుతుంది. మంచి రోడ్డు సౌకర్యం పర్యాటకులను ఆకర్షిస్తుంది.

# జనసేన ఖాతాలోకి నిడదవోలు మున్సిపాలిటీ

**రాజమండ్రి, ఏప్రిల్ 14, పెన్ పవర్:** ఏపీలో జనసేన ఖాతాలో తొలి మున్సిపాలిటీ చేరింది. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మున్సిపాలిటీని జనసేన కైవసం చేసుకుంది. నిడదవోలు మున్సిపాలిటీలో అవిశ్వాస తీర్మానం వీగింది. 13 మంది వైసీపీ కౌన్సిలర్లు జనసేనకు మద్దతు తెలిపారు. టీడీపీతో కలిపి ఆ పార్టీ బలం 15కు చేరింది. దీంతో నిడదవోలు మున్సిపాలిటీని జనసేన కైవసం చేసుకుంది. జనసేన పార్టీకి ఒక్క కౌన్సిలర్ లేకపోయినా మున్సిపాలిటీని దక్కించుకోవడం విశేషం.జీరో సభ్యుల నుంచి మున్సిపాలిటీ జనసేన పరం అయ్యేలా స్థానిక ఎమ్మెల్యే మంత్రి కందుల దుర్గేష్ చక్రం తిప్పారు. మంత్రి కందుల దుర్గేష్ రాజకీయ చతురతతో నిడదవోలు మున్సిపాలిటీ పీఠం జనసేన కైవసమైందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కాగా, కూటమి ప్రభుత్వం పాలన నచ్చి వైసీపీ కౌన్సిలర్లు జనసేనకు మద్దతు తెలిపారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు.మున్సిపాలిటీలో మొత్తం 25 మంది కౌన్సిలర్లు ఉన్నారు. జనసేనకు ఇక్కడ ఒక్క కౌన్సిలర్ కూడా లేరు. గత ఎన్నికల్లో 28 స్థానాలకు గాను 27 స్థానాల్లో వైఎస్ఆర్ సీసీ కౌన్సిలర్లు విజయం సాధించారు. ఒక్క స్థానంలో టీడీపీ కౌన్సిలర్ గెలుపొందారు. కందుల దుర్గేశ్ ఇక్కడ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం, మంత్రి కావడం జరిగింది.మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో మొత్తం 13 మంది వైసీపీ కౌన్సిలర్లు పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరారు. మిగతా కౌన్సిలర్లు ఏప్రిల్ 3న అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించి కౌన్సిలర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్స్ అఫీషియోగా మంత్రి కందుల దుర్గేశ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఓటుతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. దీంతో నిడదవోలు మున్సిపాలిటీ జనసేన కైవసమైంది.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జనసేన ఖాతాలోకి నిడదవోలు మున్సిపాలిటీ చేరింది. మంత్రి కందుల దుర్గేశ్ రాజకీయ చతురతతో జనసేన ఈ విజయం సాధించిందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. 9 నెలల నుంచి నిడదవోలు మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలన నచ్చి 13 మంది వైసీపీ కౌన్సిలర్లు జనసేనలో చేరినట్లు స్పష్టం చేశారు.

## స్పీడ్ గన్ వచ్చేస్తున్నాడు: లక్నోకి బిగ్ రిలీఫ్.. జట్టులో చేరనున్న రూ.11 కోట్ల యువ పేసర్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో వరుస విజయాలు సాధిస్తున్న లక్నో సూపర్ జయింట్స్ కు గుడ్ న్యూస్. ఆ జట్టు యువ ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ గాయం కారణంగా పూర్తిగా కోలుకున్నాడు. అతను ప్రస్తుతం పూర్తి ఫిట్ నెస్ సాధించి ఐపీఎల్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడు. తొలి ఆరు మ్యాచ్ లకు దూరంగా ఉన్న మయాంక్ మంగళవారం (ఏప్రిల్ 15) లక్నో జట్టులో చేరనున్నాడు. శనివారం (ఏప్రిల్ 19) రాజస్థాన్ రాయల్స్ తో జరగబోయే మ్యాచ్ కు అందుబాటులో ఉండనున్నాడు. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఈ రూ. 11 కోట్ల యువ బౌలర్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

మయాంక్ ఆడటానికి ఫిట్‌గా ఉన్నాడని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అయితే తుది నిర్ణయం ఎల్ఎస్‌జి కోచింగ్ సిబ్బందిపై ఆధారపడి ఉంటుంది. ఐపీఎల్ కు ముందు నడుం గాయంతో ఇబ్బంది పడిన మయాంక్.. ఏప్రిల్ రెండవ వారం నాటికి కోలుకుంటాడని భావించినా అతని రాక మరింత ఆలస్యమైంది. లక్నో సోమవారం (ఏప్రిల్ 14) చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ ఆడనుంది. లక్నోలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ మయాంక్ దూరమైనా శనివారం (ఏప్రిల్ 19) రాజస్థాన్ రాయల్స్ తో జరగబోయే మ్యాచ్ ఆడడం దాదాపుగా ఖాయమైంది. పంత్ సారథ్యంలోని లక్నో ఇప్పటివరకు ఆరు మ్యాచ్ ల్లో నాలుగు విజయాలు సాధించింది. గత సీజన్ లో అద్భుత ప్రదర్శనతో అదరగొట్టిన మయాంక్ యాదవ్ ని మెగా వేలంలో లక్నో ఫ్రాంచైజీ 11 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకుంది. మయాంక్ లేకపోవడంతో లక్నోకి పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. అతని లేని లోటు స్పష్టంగా తెలుస్తుంది. మయాంక్ రాకతో లక్నో మరింత పటిష్టంగా మారనుంది. ఐపీఎల్ 2024 సీజన్ లో మయాంక్ యాదవ్ లక్నో తరపున నాలుగు మ్యాచ్ ల్లో 7 వికెట్లు పడగొట్టాడు. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేస్తూ ఒకసారిగా అందరి దృష్టిని ఆకర్షించాడు.

రెండేళ్ల కిందటే మయాంక్ ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. 2022 మెగా వేలంలో లక్నో అతన్ని రూ.20 లక్షల కనీస ధరకు కొనుగోలు చేసింది. అయితే, ఆ సీజన్‌లో అతనికి ఒక్క అవకాశమూ రాలేదు. అనంతరం 2023 ఐపీఎల్ సీజన్ ప్రారంభానికి ముంది గాయం కావడంతో టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. అలా అని లక్నో అతన్ని వదులుకోలేదు. అతనిపై నమ్మకం ఉంది అవకాశం ఉంది. దాన్ని మయాంక్ ఒడిసి పట్టుకున్నాడు. అరంగేట్ర మ్యాచ్‌లోనే సత్తాచాటి తొలి మ్యాచ్‌లోనే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్ లో ఈ యువ ఫాస్ట్ బౌలర్ పై చాలా అంచనాలు ఉన్నాయి

## బెంగళూరుకు రా.. నీకు గిఫ్ట్ రెడీగా ఉంది: శ్రీలంక క్రికెటర్‌కు మాటిచ్చిన కోహ్లీ



**హైదరాబాద్ పెన్ పవర్:** రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ సహచర క్రికెటర్ల పట్ల మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నాడు. ఆదివారం (ఏప్రిల్ 13) జైపూర్ లోని మాన్సింగ్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ ప్లేయర్ వానిందు హసరంగాకు ప్రామిస్ చేశాడు. మ్యాచ్ తర్వాత కోహ్లీ, హసరంగా మధ్య సరదాగా సంభాషణ జరిగింది. కోహ్లీ బ్యాట్ ను పట్టుకొని హసరంగా "నైస్ బ్యాట్" అంటూ కితాబులిచ్చాడు. దీనికి కోహ్లీ సానుకూలంగా స్పందించిన తీరు ఆకట్టుకుంటుంది."బ్యాట్ నీకు కూడా కావాలా.. నా దగ్గర ఉన్న బ్యాట్ నీకు ఇస్తాను. బెంగళూరులో కలుద్దాం అక్కడ నీకు బ్యాట్ ఇస్తాను". అని విరాట్.. లంక స్పిన్నర్ తో అన్నాడు. కోహ్లీ సమాధానానికి హసరంగా సంతోషంతో ఉప్పొంగిపోయాడు. ఇప్పటికే తన దగ్గర ఉన్న చాలా బ్యాట్ లను కోహ్లీ సహచర క్రికెటర్లకు గిఫ్ట్ గా ఇచ్చిన సంగతి తెలిసిందే. కోహ్లీకి హసరంగాకు మధ్య చక్కని అనుబంధం ఉంది. గతంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తరపున కోహ్లీతో హసరంగా కలిసి ఆడాడు. ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ జట్టు తరపున హసరంగా ఆడుతున్నాడు. బెంగళూరు వేదికగా గురువారం (ఏప్రిల్ 24) చిన్న స్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య మరో మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ లో హసరంగాకు కోహ్లీ తన దగ్గర బ్యాట్ ను గిఫ్ట్ గా ఇవ్వనున్నట్టు తెలుస్తుంది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కీలక విజయాన్ని అందుకుంది. ఆదివారం (ఏప్రిల్ 13) రాజస్థాన్ రాయల్స్ పై అలవోక గెలుపుతో టోర్నీలో నాలుగో విక్టరీని తమ ఖాతాలో వేసుకుంది. మొదట బౌలర్లు కట్టుదిట్టంగా రాణించడంతో పాటు.. ఛేజింగ్ లో సాల్ట్(33 బంతుల్లో 65:5 ఫోర్లు, 6 సిక్సర్లు), విరాట్ కోహ్లీ (45 బంతుల్లో 65: 4 ఫోర్లు, 2 సిక్సర్లు) దంచి కొట్టారు. మొదట బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 173 పరుగుల డీసెంట్ టోటల్ చేయగలిగింది. లక్ష్య ఛేదనలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 17.3 ఓవర్లలో కేవలం వికెట్ మాత్రమే కోల్పోయి 175 పరుగులు చేసి

## నా ఇన్నింగ్స్‌కు విలువే లేదు: కరుణ్ నాయర్



**హైదరాబాద్ పెన్ పవర్:** కరుణ్ నాయర్ ఐపీఎల్ పునరాగమనం ఘనంగా జరిగింది. బ్యాటింగ్‌పరంగా అద్భుతంగా ఆడాడు. అయితే, తాను ప్రాతినిధ్యం వహించిన దిల్లీ క్యాపిటల్స్ కు ఓటమి ఎదురుకావడం నిరాశపరిచిందని కరుణ్ వ్యాఖ్యానించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబయితో జరిగిన మ్యాచ్‌లో దిల్లీ 12 పరుగుల తేడాతో ఓడిపోయింది. వన్‌డౌన్‌లో వచ్చిన కరుణ్ నాయర్ 40 బంతుల్లో 89 పరుగులు చేశాడు. అయితే, ఆఖర్లో వరుసగా మూడు రనౌట్లు కావడంతో దిల్లీ పరాజయం చవిచూసింది. తన ప్రదర్శనపై విలేకర్లు అడిగిన ప్రశ్నకు కరుణ్ నాయర్ సూపర్ సమాధానం ఇచ్చాడు. "నా ఇన్నింగ్స్‌పై మాట్లాడటానికి ఏమీ లేదు. ఇప్పుడు పెద్ద ప్రయోజనమూ లేదు. మంచి ఆటతీరే ప్రదర్శించా. కానీ, నా టీమ్ ఓడిపోయింది. కాబట్టి, ఆ ఇన్నింగ్స్‌కు విలువే లేదు. విజయం సాధించనప్పుడు ఎంత గొప్ప ఇన్నింగ్స్ అయినా వాల్యూ ఉండదు. ఈ సీజన్‌కు ముందు నేను ఐపీఎల్‌లో ఆడతాననే నమ్మకంతోనే ఉన్నా. ఎప్పుడు అవకాశం వచ్చినా నిరూపించుకొనేందుకు సిద్ధంగానే ఉన్నా. మనసులో మాత్రం క్రీజ్‌లోకి వెళ్లాక అత్యుత్తమ ఆటతీరు ప్రదర్శించాలని భావించా. ఇన్నింగ్స్‌ను వేగవంతం చేయడానికి కొన్ని బంతులు తీసుకున్నా. పవర్ ప్లేలో దూకుడుగా ఆడాల్సి ఉంటుంది. నేను మామూలుగా ఆడే షాట్లనే కొట్టా. నాకు అన్నీ కలిసొచ్చాయి. నా బ్యాటింగ్ పరంగా సంతోషంగానే ఉన్నా. మా జట్టు విజయం సాధించి ఉంటే ఇంకా బాగుండేది" అని కరుణ్ వెల్లడించాడు.

**ఫాఫ్ లేని లోటు..**

"పవర్ ప్లేలో ఫాఫ్ డుప్లెసిస్ డేంజరస్ బ్యాటర్. అతడు లేని లోటును పూరించాల్సిన బాధ్యత నాది. బెంచ్‌పై ఉన్న ఆటగాళ్లంతా తమ అవకాశం కోసం ఎదురుచూస్తూ ఉన్నారని తెలుసు. అందుకే మెంటల్లీ నేను కూడా నా ఛాన్స్ కోసం సిద్ధంగానే ఉన్నా. తుది జట్టు ఎంపిక ఎప్పుడూ కఠినమే. ఆ విషయంలో మేనేజ్‌మెంట్ ఏం నిర్ణయం తీసుకున్నా గౌరవిస్తా. నా సన్నద్ధతను ఎప్పుడూ కొనసాగిస్తూనే ఉంటా. అవకాశం వచ్చినప్పుడు అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తా" అని వెల్లడించాడు.

**కాల్విన్ క్లీన్ లోదుస్తుల లో దిశా పటానీ స్టన్స్**



## ఐటమ్ నంబర్‌కు కోటి అందుకుంది!



**సాధారణ శైలిలో కేతిక యొక్క అద్భుతమైన స్నాప్‌షాట్‌లు**



సౌతిండియన్ అమ్మాయిగానే ప్రపంచం గుర్తిస్తుంది. రెండు దశాబ్ధాల కెరీర్ లో తమన్నా ఎన్నో ఒడిదుడుకులను చవి చూసింది. కెరీర్ లో ఉన్నత స్థానానికి ఎదిగింది. ఇటీవల వరుస చిత్రాల్లో నటిస్తూనే, ప్రత్యేక గీతాల్లోను నర్తిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బాలీవుడ్ చిత్రం - రైడ్ 2 - లోని తన తాజా స్పెషల్ డ్యాన్స్ నంబర్ - నషా - తో మరోసారి అభిమానుల హృదయాలను దోచుకుంది. అజయ్ దేవ్‌గన్ - రితేష్ దేశ్‌ముఖ్ తదితరులు నటించిన ఈ చిత్రం నుంచి తాజా సింగిల్ ఇప్పటికే సంచలనం సృష్టించింది. ఈ పాటలో తమన్నా కనిపించడం ఫ్యాన్స్ కి కొత్త ఊపు తెచ్చింది. ఇటీవల మూడు భాషల్లో ప్రత్యేక గీతాల్లో ఆఫర్లు అందుకుంటోంది. తనదైన అద్భుత డ్యాన్స్ ప్రదర్శనలతో తమన్నా వేగంగా పేరు తెచ్చుకుంటోంది. స్త్రీ 2 లోని - ఆజ్ కి రాత్ - లో తమన్నా కిల్లింగ్ మూవ్స్ కుర్రకారు హృదయాలను దోచాయి. మెరిసే ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి, తమన్నా తన అద్భుతమైన కదలికలు హావభావాలతో స్క్రీన్ ని మరిగించింది. అభిమానులు తమన్నా ఎనర్జిటిక్ డ్యాన్సులను ప్రశంసించారు.. ఇటీవలి కాలంలో అత్యుత్తమ ఐటెం సాంగ్‌లలో ఒకటిగా నిలిచింది. ఇప్పుడు తమన్నా మరో సంచలనాత్మక పాట - నాషా - తో తిరిగి హీట్ పెంచింది. దీనిని ప్రతిభావంతులైన జంట పియూష్-షాజియా కొరియోగ్రఫీ చేశారు. తమన్నా బోల్డ్ గ్లామరస్ లుక్ ని ఎలివేట్ చేస్తూనే, హై-ఎనర్జీ డ్యాన్స్‌లతో హీటెక్కించింది. ప్రస్తుతం ఈ పూర్తి పాట సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ట్రెండింగ్‌లో ఉంది. పరిశ్రమలో బజ్ ప్రకారం.. తమన్నా భాటియా - నాషా - లో నటించడానికి రూ.1 కోటి వసూలు చేసినట్లు తెలిసింది. ఇంతకుముందు - ఆజ్ కి రాత్ - కోసం కోటి వసూలు చేసిందని టాక్ ఉంది. తనదైన అందం, అద్భుత అభినయంతో మెప్పిస్తున్న తమన్నాకు ఈ తరహా అవకాశాలు ఇటీవల ఎక్కువయ్యాయి.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com